## అస్సాం ముఖ్యమంత్రిపై మంత్రి ఎర్రబెల్లి ఫైర్




16లో...


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 10, సెప్టెంబర్, 2022 16 పేజీలు


## దళితుల అసైన్డ్ భూములే
# టార్గెట్



2లో..

### కౌలు పేర దగా...
### రెవెన్యూ అధికారుల అండతో పాగా
### నిత్యం భారీ పేలుళ్ళు
### బాంబ్ బ్లాస్టులతో బీతిల్లుతున్న ప్రజలు
### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
హన్మకొండ జిల్లాలోని శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల్లోని దళితుల అసైన్డ్ భూములను టార్గెట్‌గా తీసుకొని అధికార పార్టీ ఎమ్మెల్యేల బినామీలుగా చలామణి అవుతున్న క్రషర్స్ యజమానులు ఆయా మండల పరిధిలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను టార్గెట్‌గా తీసుకొని దళితులకు కౌలుపేర కొంత ముట్టచెప్పుతూ రెవెన్యూ అధికారుల అండదండలతో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## గంగమ్మ చెంతకు
# గణపయ్య



2లో..

### వర్షాన్ని సైతం లెక్కచేయని భక్తులు
### నృత్యాలతో కిక్కిరిసిన నగర వీధులు
### వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, విప్ వినయ్‌భాస్కర్, కలెక్టర్లు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులు భక్తుల కోలాహలం మధ్య డప్పు చప్పుళ్లతో శుక్రవారం గంగమ్మ చెంతకు చేరారు. ఓరుగల్లు నగరంలోని పద్మక్షమ్మ గుట్ట ప్రాంతంలో సిద్దేశ్వర గుండం చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనుంది.

## మత్స్య రంగానికి
# ఊపిరి పోసిన ఘనత కేసీఆర్‌దే

2లో..

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నర్సంపేట, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత ఒక్క కేసీఆర్‌దే అని పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌లు అన్నారు. మత్స్యకారుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రమంతటా ఉచిత

## సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్



స్టేషన్‌ఘన్‌ఫూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:
జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16,17,18 తేదీలలో 75వ వజ్రోత్సవం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి స్తానిక విద్యాజ్యోతి డిగ్రీ కాలేజీ వరకు 15వేల మందితో జాతీయజెండాలతో నిర్వహించే ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసే సమావేశ స్థలాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం పరిశీలించారు.

8లో...

# దళితుల అసైన్డ్ భూములే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజుకు ఈ క్రషర్స్ గ్యాంగ్‌స్టార్స్ పరిసర ప్రాంతాల పట్టా భూములను కొంత కొనుగోలు చేసి గతంలో గిరిజనులకు ఇచ్చిన అసైన్డ్ భూములను అందులో ఉన్న ఖనిజ సంపదను కాజేయడానికి ఎంతో కొంత కౌలు పేరా లీజు అసైన్డ్ పట్టా భూముల యజమానులకు ముట్టచెప్పుతూ అక్రమ భూ దందాకు పాల్పడుతున్నారు. కాగా కొందరి భూములను కాజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్నేళ్లుగా ఈ దందాకు పాల్పడుతూ భూములను ఆక్రమణ చేస్తూ కొందరు యజమానులు అసైన్డ్ భూములను సాగు భూములుగా రెవిన్యూ రికార్డులో చూపిస్తూ పై నెంబర్లతో రెవిన్యూ అధికారులకు చేతివాటాన్ని అందిస్తూ గతంలో అసైన్డ్ భూముల పట్టాదారుల నుండి పేద దళితుల పేర్లను తొలగించి దాళితులను కాస్తుదారులగా లేకుండా చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కాగా రాను రాను భూముల రేట్లు పెరగడంతో ఎలాగైనా భూములను ఆక్రమించుకోవాలనే క్రషర్ యజమానులు భూ భకాసురులుగా మారి అసైన్డ్ గుట్టలు ఉన్నచోటల్లా తన పలుకుబడిని ఉపయోగించి క్రషర్ వ్యాపారం పేరుతో ఆయా స్థలాలను కాజేస్తున్నట్లు పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం భారీ పేలుళ్లు, బాంబ్ బ్లాస్టింగ్‌లతో పరిసర ప్రాంతాల ప్రజలు బీతిల్లుతున్నా పచ్చని పంట పొలాలు కలుషితమై దిగుబడి తగ్గుతున్నా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా క్రషర్ యజమానులు పేట్రేగిపోతున్నప్పటికి రెవిన్యూ, మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయా మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా క్రషర్స్ యజమానులుగా చలామణి అవుతున్న వారి వెనుకాల అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కా ంట్రాక్టర్లు బడాబాబులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూ ఆక్రమణ దందాకు వారే మూల స్థంబాలుగా ఉండి పేదల, దళితుల అసైన్డ్ భూములను కాజేస్తుండటమే గాకుండా ప్రజల అనారోగ్యానికి పర్యావరణ కలుషితానికి కారణం అవుతున్నారని వాధనలు భలంగా వినవస్తున్నాయి. పరిసర ప్రాంతాల జోలికి వెళ్లాలన్నా అటు రెవిన్యూ అధికారులు, ఇటు మైనింగ్ అధికారులు జంకుతున్నారు. కాగా సంబందిత అధికారులను శుక్రవారం ప్రభాతవార్త వివరణ కోరగా తమకేం తెలియదన్నట్లుగా ఉన్నతాధికారులను అడగాలని తప్పించుకుంటున్నారు. దీనికి కారణం లేకపోలేదు. ఇదంతా అధికార పార్టీ పార్టీ పెద్దల సహకారంతోనే ఈ క్రషర్స్ గ్యాంగ్ స్టార్స్ రెచ్చిపోతున్నారని సహజ వనరులను కొల్లగొడుతున్న భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.





## ముఖ్యమంత్రి ఇచ్చిన హామి నెరవేర్చాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 9న అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చాన హామీలను వెంటనే అమలు పరచాలని కోరుతూ వీఆర్‌ఏలు శుక్రవారం ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతిపత్రం అందించారు.

వీఆర్‌ఏల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సంఘ శిభిరం శుక్రవారంతో 47వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ నేటితో ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్‌ఏలకు ఇచ్చిన హామి రెండు సంవత్సరాలు పూర్తయిందని ఇప్పటి వరకు ఆ హామీలు నెరవేరక పోవడం బాదాకరమని వారు ఆవేదన వ్యక ం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన వీఆర్‌ఏల డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో నిరంతర సమ్మె కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

## పరుపాటి సుధాకర్‌రెడ్డికి పరామర్శ

దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని మదిరె మందపల్లి గ్రామానికి చెందిన పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాదపడుతున్నాడు. పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సుధాకర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి వలుగుల రవికిరణ్, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్ది రాజులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం, చెరువుకొమ్ముతండా గ్రామాల్లో బాదిత కుటుంబాలకు టిఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన వజ్జంతి మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్‌ఎస్ నాయకులు వారి కుటుంబానికి క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, టిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్, సుంకరి సాంబయ్య, పోలెపెల్లి రమేష్, నాంపెల్లి మల్లయ్య, సదిరం రాజు, లక్ష్మణచారి, సమ్మయ్య, మైదం బాబు, సూరయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చెరువు కొమ్ముతండా గ్రామంలో భూక్య రామిరెడ్డి ఇటీవలే మరణించగా టిఆర్‌ఎస్ నాయకులు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మనోజ్‌కుమార్, బోడ బద్దునాయక్, దంజ్యానాయక్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, రాజేష్, రవి, వీరన్న, పూలు తదితరులు ఉన్నారు.

## వీఆర్‌ఏలు మృత్యువాత పడుతున్న ప్రభుత్వానికి కనికరం లేదు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నిరవదిక సమ్మెలో ఎంతో మంది వీఆర్‌ఏలు మృత్యువాత పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేదని వీఆర్‌ఏల జేఏసీ డివిజన్ చైర్మన్ శీలం రాజు అన్నారు. న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్‌ఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 47వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్‌ఏలంతా కేసిఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేల్ అందిస్తామని అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించి 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏలకు బదులు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామి నేటికి రెండు సంవత్సరాలు గడిచిందన్నారు. అయినప్పటికి అట్టి హామీలు కాగితాలకే పరిమితమయ్యాన్నారు. సమస్యలు పరిష్కారం కాక డిమాండ్లు నెరవేరక వేతనాలు లేక వీఆర్‌ఏలు నిరవదిక సమ్మె చేస్తున్నారన్నారు. ఈ పోరాటంలో ఇప్పటికే ఎంతో మంది వీఆర్‌ఏలు చనిపోవడం జరిగిందన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు రాని పక్షంలో ఈ నెల 13న అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ రవి, చాగంటి శివకోటి, కోరె శోభారాణి, స్రవంతి, రమేష్, సునిల్, రాజ్యలక్ష్మి, పాపయ్య, సలీమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి నిమజ్జన వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గణపతి నిమజ్జన వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని ప్రత్యేక మండపాల వద్ద కొలువుదీరిన గణనాధులు నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్నారు. రోజుకో విధంగా భక్తులు గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పూజలతో పాటు సాయంత్రం వేళల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజుల్లో మండపాల్లో ఉన్న గణనాధులను ప్రత్యేక వాహనంలో చేర్చి నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో స్థానిక సిదా ్ధర్థ గురుకుల పాఠశాలలో గణనాధుని నిమజ్జన వేడుకలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. విద్యార్థులు, యువతీ, యువకులు కేరింతలతో నృత్యాలు చేశారు. విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అట్టి గణనాధున్ని సమీపంలోని కోపాకుల చెరువులో నిమజ్జనం పూర్తి చేశారు. అలాగే వివిధ గ్రామాల్లో గణపయ్యకు వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

## అక్కల్‌చెడలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక యువకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూటి పావని, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, యువకులు, పులుచేరు రాజేందర్, పెండ్యాల రమేష్, ఒంటరి అశోక్, పడిదెం రాకేష్, హరికృష్ణ, నగేష్, ప్రశాంత్, రాజు, రాహుల్, సునిల్, వార్డు సభ్యులు వసంత, వినోద, మంజుల పాల్గొన్నారు.

## మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత కేసీఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి..)

చేప పిల్లలను పంపిణీ చేయడంలో భాగంగా శుక్రవారం నర్సంపేట మండలం మాధన్నపేట చెరువులో 6 లక్షల 32 వేల చేప పిల్లలను మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ గోపి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యశాఖ కార్మికులకు గతంలో ఎన్నో కష్టాలు ఉండేవి. దేశంలో ఇంకా ఈ పరిస్థితి ఉంది. కానీ మన ఒక్క తెలంగాణలోనే మత్స్య కార్మికుల కష్టాలు తీరాయి. వారు ఆర్థికంగా ఏదిగారు. ఒక సొసైటీ ఏర్పాటు చేసి మత్స్య కార్మికులకు హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ఆనాడు డబ్బులు పెట్టి చేప పిల్లలను పెంచుకునే స్థోమత లేకుండే, కానీ తెలంగాణ వచ్చాక, వంద శాతం సబ్సిడీ ఇచ్చి మత్య కార్మికుల కోసం రూ.500 కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్. మార్కెటింగ్‌లో మహిళలను చైతన్య పరచాలి. ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన శిక్షణ ఇవ్వండి. కాళేశ్వరం వల్ల 753 చెరువుల్లో 365 రోజులు నిండు కుండల నీళ్లు ఉంటున్నాయి. ఈ పరిస్థితిని మత్స్యకార్మకులు ఉపయోగించుకోవాలి తద్వారా మీ కుటుంబాలు బాగుపడాలి. శక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్యపాకరుల సంక్షేమం, అభివృద్ధి కోం తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం తీసుకువచ్చిందని, ఉమ్మడి వరంగల్ జల్లాలో మాధన్నపేట చెరువు అతి పెద్దది వరదులు వచ్చినప్పుడల్ల చేపలు కొట్టుకుపోతున్నాయి. దీని వల్ల మత్స్యకార్మికులు నష్టపోతున్నారన్నారు. నియజకవర్గానికి కోటి చేపల పిల్లల పంపిణి చేయాలని విజ్ఞప్తి ప్రధానమైన సెంటర్లలో చేపలను అమ్ముకోవడానికి వెంటనే సెటర్లలో స్థలాన్ని కేటాయించాలి. ప్రతి మండలంలో మార్కెటింగ్‌కి పాయింట్లను ఇవ్వాలన్నారు. వర్షాపాతం అధికంగా ఉండే ప్రాంతంలో చేపల పెంపకం వల్ల అధిక లాభాలు గడించే అవకాశం ఉంది. సీఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో గుక్కెడు మంచి నీళ్ల కోసం గోసపడ్డ ప్రాంతం పచ్చిని పంట పొలాలలతో కళకళలాడుతుందని వివరించారు. తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా, ధాన ్యపు బాండాగారంగా బాసిల్లుతోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మత్యశాఖ సంఘం జిల్లా అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, సభ్యులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు కౌన్సిలర్లు, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్లు, మత్యశాఖ అధికారులు పార్టీ, ముఖ్య నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు గణపయ్య

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖమంత్రి ఎర్రబెల్లి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, కమీషనర్ ప్రవీణ్య, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఆర్వో వాసుచంద్ర ఇతర అధికారులు భక్తులు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్దలతో భక్తులు నవరాత్రులు విఘ్నాలు తొలగాలని అత్యంత వైశవంగా ప్రతి రోజు పూజలు మహాన్నదాన కార్యక్రమాలు గణపతి భక్త మండల్ల ఆధ్వర్యంలో వ్యాపార వాణిజ్య సంస్థలు గణపతి పూజా కార్యక్రమాలను ఘణంగా నిర్వహించారు. కాగా శుక్రవారం నిమజ్జనంలో నగర ప్రజలు మధ్యాహ్నాం నుండే వరంగల్ నగర పాలక సంస్థ అధికారులతో పాటు కలెక్టర్లు నగర సీపీ డా.తరుణ్‌జోషి ఆధ్వర్యంలో నిమజ్న పరిసర ప్రాంతాల చెరువుల మధ్య కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడమే కాకుండా భారీ ప్రొక్లేన్లను ఏర్పాటు చేయగా నగర ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో భారీగా తరలివచ్చి పోయిరాండయ్య మల్లి ఏడు రాండయ్య బొజ్జగణపయ్య అంటూ నినాదాలు చేస్తూ గణపయ్యలను సాగనంపారు. ఉదయం నుంచే నగర వీధులన్ని కిక్కిరిసాయి. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భద్రకాళి ట్యాంక్‌బండ్, ఉర్సుగుట్ట,బందం చెరువు తదితర చెరువులలో గణనాధుని నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపాట్టారు.





## రైతాంగ సాయుధ పోరాట వారత్సవాల బహిరంగసభను జయప్రదం చేయాలి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారత్సవాల బహిరంగసభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ లింగాలఘనపురం మండలకేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ సమావేశంలో గోసంగి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా బొట్ల శేఖర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామగ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం లింగాలఘణపురం మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్, మండల కమిటీ సబ్యులు రాపోలు సమ్మయ్య, దేవదానం, ఉప్పలయ్య పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..**

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలనుబహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో వీరతెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ మెంబర్ చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం, సోమఅశోక్‌బాబు, మాసంపల్లి నాగయ్య, బానోత్‌కిషన్‌నాయక్, బెల్లిసతీష్, కాకర్ల రమేష్, బాణాల వెంకన్న, గోగుల యాదగిరి పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం కేసీఆర్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



నిరుపేదలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని జిల్లాసర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొడ్వటూరు గ్రామంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఇందులో చెప్యాల మాధవి 40వేలు, చెట్టె లింగంకు 12వేలు అందించారు. ఈకార్యక్రమంలో మిన్నలాపురం కనకయ్య, ఎల్లయ్య, అశోక్, గంగమ రమేష్‌రెడ్డి, పారుపల్లి రాంచంద్రం పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని గంగాపురం గ్రామంలో ఎస్సీకాలనీలో బచ్చన్నపేట మండల ఎంపీపీ సుమారు లక్షరూపాయల నిధుల వ్యయంతో బోర్‌మోటారుతో నీటివసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామసర్పంచ్ బందారం సుశీల ఆధ్వర్యంలో ఎంపీపీ చేతుల మీదుగా మోటారును ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉగ్గెచంద్రశేఖర్, జిలుకర సదానందం పిట్టల నర్సింహులు,జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, పిట్టలసాయి, గాగిల్లాపురం గణేష్, ఎడ్ల యాదవరెడ్డి, జిలుకర కుమారస్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

## సతీష్‌కుమార్‌కు లక్కీడ్రాలో వినాయకుని లడ్డు

*జనగామ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ సమితి జనగామ ఆధ్వర్యంలో లడ్డూకోసం టోకెన్ తీయగా బన్న సతీష్‌కుమార్ కుటుంబానికి డ్రా వచ్చింది. ఈసందర్భంగా బన్న సతీష్‌కుమార్-ప్రియాంక, వర్షిత్, అన్వేష్‌ల కుటుంబానికి లక్కీడ్రా 130మందిలో ఒక్కరిని వరించింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుజ్జ రాజు, పాలనిస్వామి, రమేష్, ఉపేందర్, మధు, రాము, మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ పథకం నిరుపేదలకు వరం

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



కల్యాణ లక్ష్మీ పథకం నిరుపేదలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్ళిల్లు భారం కావద్దనే సీఎం కేసీఆర్ ఈపథకాలను ప్రవేశపెట్టారన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, పీఏసీఎస్‌చైరమన్ పూర్ణచందర , సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షురాలు మద్దికుంట రాధారెడ్డి, సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం శ్రీరామరక్ష

*రఘునాథపల్లి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



గర్భిణీలు, పిల్లలు ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పోషకాహారమే వారికి శ్రీరామరక్ష అని ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, సర్పంచ్‌ల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు, స్థానిక సర్పంచ్‌పోకల శివకుమార్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో స్త్రీ, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి వెయ్యిరోజులు కీలకమైనవని, వీటిపై ఎక్కువ దృష్టిసారించడం ద్వారా ఒకతరం నుంచి మరొక తరానికి కొనసాగుతున్న పోషణ లోపాన్ని దానివల్ల కలిగే నష్టాన్ని నిరోధించగలుగుతామన్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, సీడీపీవో ఫ్లోరెన్ , డాక్టర్ శ్రీతేజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## వివాహేతర సంబంధంతో భర్తను హతమార్చిన భార్య

*పాలకుర్తి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



వివాహేతర సంబంధతో ప్రియుడితో కలిసి భర్తను హత్యచేయించిన సంఘటనలో మృతుడి భార్యను, ప్రియుడిని అరెస్టుచేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ పెండం సురేష్-సరిత దంపతులు అన్యోన్యంగా జీవిస్తున్నారన్నారు. భార్య పక్కింటి కుర్రాడితో పరిచయం ఏర్పడి పరిచయం కాస్త ప్రేమగా మారి అక్రమసంబంధానికి దారితీసిందన్నారు. భార్య అక్రమ సంబంధాన్ని చూసిన బర్త తరుచు గొడవపడేవాడని, భార్య అక్రమ సంబంధం పెట్టుకున్న కుర్రాడితో మా ఆయన మన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉంటున్నాడని ఎలాగైనా భర్తను అడ్డు తొలగించాలని అభిలాష్‌కు చెప్పడంతో భార్య సరిత, అభిలాష్ కలిసి రాత్రిపూట భర్తను చంపి నీళ్లట్యాంక్‌లో పడవేయడం జరిగిందన్నారు. మృతుడి అక్క ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేయగా విషయం బయటకు వచ్చిందన్నారు. నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో సీఐ చేరాలు, దేవరుప్పుల ఎస్ఐ రమేష్ చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించారని అన్నారు. సమావేశంలో ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజెఆర్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:*



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో మీదికొండ గ్రామ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు నూతనంగా ఏర్పాటు చేసిన ఎంజెఆర్ బిర్యానీ సెంటర్‌ను స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాటికొండ సురేష్‌కుమార్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఆకుల కుమార్, జోగు కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు ఋణాలు, వ్యవసాయ పనిముట్లు ఇస్తాం

*మహబూబాబాద్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*



డిసిసిబి బ్యాంకు ద్వారా అత్యధిక వడ్డీ డిపాజిట్ ఖాతాదారులకు లభిస్తుందని అతితక్కువ వడ్డీకి రైతులకు ఋణాలు, వ్యవసాయ పనిముట్లు అందచేస్తామని సహకార సంఘాల సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, ఏజిఎం బి. కృష్ణమోహన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 కోట్ల మేర ఔట్‌స్టాండింగ్ కలిగి ఉండి ఖాతాదారులకు రైతులు, మహిళా సంఘాల యొక్క అభిమానాలను చూరగొంటున్న బ్యాంకు సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రజిత, మధుసుధన్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## అన్నిదానాల కన్న అన్నదానం మిన్న

**రాయపర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్నా అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎర్రబెల్లి దయన్న యువసేనా అధ్యక్షుడు ఎర్రబెల్లి దయన్న వీరాభిమాని వీరునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం మైలారం, మొరిపిరాల గ్రామాల్లో నిర్వహించాన అన్నదాన కార్యక్రమంలో 80 కేజీల పెరుగు పదిలీటర్ల పాలు అందించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ గణపతి నిమజ్జన వేడుకలు భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి సాయం చేయాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





## 13వ డివిజన్ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమం

### -పాల్గొన్న నగర మేయర్, బల్దియా కమిషనర్, కార్పోరేటర్లు

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్ పరిధిలోని దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువును సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణనాధుని ప్రతిమలను నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమీషనర్, పి.ప్రావీణ్య. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 9 రోజులపాటు గణపతి నవరాత్రులను విశిష్ట పూజలు పూర్తిచేసుకుని గంగమ్మ ఒడిలోకి గణనాథులను అంతే భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని వారు సూచించారు. ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ముఖ్యంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆమె తెలిపారు. నిమజ్జనానికి విచ్చేసిన గణపతి ప్రతిమల నిమజ్జన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఇంతేజార్‌గంజ్ ఎస్సై పి.శ్రీకాంత్, నిమజ్జనం నిర్వాహక అధికారులు, బల్దియా ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

**పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరాబా గురుకుల బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాధికారిణి వాసంతి సందర్శించగా ప్రముఖ ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలతీ సోమేశ్వర్‌రావు, ఎంపిపి కమలాపంతులు, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్, సర్వర్, గోరుగుట్టతండా సర్పంచ్ బానోతు వెంకన్న, ఎంఈవో సత్యనారాయణ, స్పెషలావఫీసర్ మాధవి, విద్యార్థినీలు,జిల్లా విద్యాశాధికారితో ప్రజా ప్రతినిధులు, విద్యాలయ అభివృద్ధి విషయంపై చర్చించారు. తరగతులు తిరుగుతూ విద్యారిర్థినీల విద్య నైపుణ్యాన్ని పరిశీలించారు.



## కాళోజి నారాయణ జయంతి వేడుకలు



**రాయపర్తి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కాళోజి నారాయణ జయంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస, బాషకు చెరగని ముద్ర వేసిన మహానుభావుడు కాళోజి నారాయణరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.కిషన్‌నాయక్, మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం, ఏపివో కుమార్‌గౌడ్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, గుగులోతు అశోక్, భూక్య మహేందర్, సత్తూరి నాగరాజు, కిషన్‌రెడ్డి, రాజేష్, తిరుమల్, అంజద్‌పాషా, వంశీ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



**రాయపర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ప్రతినిధులు శుక్రవారం హన్మకొండలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లిని లయన్స్ క్లబ్ నిర్మాణానికి స్థలం కావాలని అభ్యర్థించగా లయన్స్‌క్లబ్ నిర్మాణానికి స్థలం మంజూరి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట అధ్యక్షుడు బిల్లా సుభాష్‌రెడ్డి, ఎం.రాజిరెడ్డి, కే.లింగమూర్తి, జే.రాజిరెడ్డి, ఎం.సుదర్శ న్‌రెడ్డి, గారె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో మాతృభాషా దినోత్సవం



### కాలోజీ నారాయణరావు అందరికీ ఆదర్శ ప్రాయుడు

**మంగపేట సెప్టెంబర్09. ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో తెలంగాణా మాతృభాషా ధినోత్సవాన్ని పురష్కరించుకుని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం శ్రీకాలోజీ నారాయణ జయంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా తెలుగు ఉపాధ్యాయునికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ రాజేష్ శాలువా, పూలబొకేతో సన్మానించారు. శ్రీకాలోజి నారాయణరావు అందరికీ ఆదర్శ ప్రాయుడని ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఆయన రచనలు అద్భుత మన్నారు. ఆయన జయంతి సందర్బంగా విధ్యార్ధులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి దీనిలో ప్రతిభ కనబర్చిన విధ్యార్ధులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయప్ప, వెంకటేశ్వర్లు, అనంతరావు, హరినాథ్, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, కేశవరావు, రాజేశ్వర్‌రావు, స్రవంతి, రాజమౌళి, రమేష్, వెంకటరమణ, రమ్య, రజిని, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తడిచి ముద్దయిన గణపతి

### వర్షంలోనే నిమజ్జన ఊరేగింపులు

**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

నవరాత్రులు పూజలందుకున్న గణపయ్య గంగమ్మ ఒడికి చేరేలోపే తడిచి ముద్దయ్యాడు. నిమజ్జన వేడుక కోసం ఇన్ని రోజులు ఉవ్విళ్లూరిన నిర్వాహకులు నీరుగారిపోయారు. వాతావరణం అనుకూలించకున్నా సాంప్రదాయ రీతిలో శుక్రవారం వినాయక నిమజ్జన వేడుక పూర్తి చేసారు. ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై ఉండగా మధ్యాహ్నాం నుండి ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో నిమజ్జన ఊరేగింపులు వర్షంలోనే కొనసాగాయి. వర్షం కారణంగా మండపాల వద్ద లడ్డూల వేలం, వాహనాల ఏర్పాటులో జాప్యం చోటు చేసుకోవడంతో ఊరేగింపులు కూడా ఆలస్యంగా రాత్రి 7 నుండి 9 గంటల మధ్య ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పలు మండపాల వద్ద జరిగిన లడ్డూ వేలం పాటల్లో సర్పంచ్ రమేష్‌నాయక్ పాల్గొని నిమజ్జన వేడుకలో పాలుపంచుకున్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో చిన్న పెద్ద, ఆడ మగ తేడా లేకుండా వర్షంలో తడుచుకుంటూనే నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. నిమజ్జన వేడుక సందర భంగా పట్టణ సమీపంలోని పాకాల వాగు వద్ద గ్రామపంచాయతి ఆధ్వర్యంలో విద్యుదీ పాలను పెట్టి వెలుతురు సౌకర్యం ఏర్పాటు చేసారు. వినాయక విగ్రహాల ఊరేగింపు తర్వాత నిర్వాహకులు పాకాల వాగులో నిమజ్జనం చేసారు. అర్ధరాత్రి వరకు ఈ వేడుక కొనసాగింది. మండలంలోని పలు గ్రామాల్లో కూడా శుక్రవారం గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు.

## విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి



**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపాటితండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిషర్టులు ఉచితంగా పంపిణి చేసారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా తండాకు చెందిన దారావత్ శ్రీనివాస్‌చారి సహకారంతో ఖరీదు చేసిన టీషర్ట్స్‌ను విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంతో పాటు పాఠశాల హెచ్‌ఎం, ఎస్‌ఎంసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫైన్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):



నయీంనగర్ ఫైన్ విద్యా సంస్థలో కాళోజీ జయంతిని పురస్క రించుకుని తెలుగు భాషా దినోత్సవం వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. విద్యార్థులు భాష గొప్పతనం, తేనెలొలుకు భాష తియ్యనిది అని, తల్లిభాషపై వివిధరకాల పాటలతో నృత్యాలతో, ఉపన్యాసాలతో, పద్యాలతో, నాటికలతో, కవుల, వీరనారీల వేషధారణలతో మంత్రముగ్దుల్ని చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫైన్ విద్యాసంస్థల రథసారథి మూగల కుమార్‌యాదవ్ పిల్లలను ఉద్దేశించి మాతృభాష యొక్క గొప్పతనాన్ని తెలియపరిచారు. తెలుగుభాష ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత రాణి తెలుగుభాషపై పట్టు సాధిస్తేనే పరభాషలపై పట్టుసాధిస్తారని హితవుపలికారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, తెలుగు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో కాళోజీ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):



ప్రజాకవి, పద్మవిభూషణ్, నిజాం నిరంకుశత్వానికి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సీమాంధ్ర పాలకులకు వ్యతిరేకంగా పోరా డిన వ్యక్తి కాళోజీ నారాయణ రావు 108వ జయంతి శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ ప్రజల గొడవను తన గొడవగా భావించి నిరంతరం సమాజ అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి కాళోజీ అని ఆయన అన్నారు. ఆర్ట్స్‌కళాశాల పూర్వ విద్యార్థి అని, కాళోజీని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికొరకుపాటుపడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రాంట్ల నిధులను మంజూరు చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):

విశ్వవిద్యాలయ విరాళాల సంఘ అధికారులు న్యూఢిల్లీ నుంచి ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయానికి రావాల్సిన వివిధ గ్రాంట్ల మంజూరు చేయాలని రిజిస్ట్రార్ కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను విడుదల చేయాలని, అదేవిధంగా విశ్వవిద్యాలయం తిరిగి చెల్లించవలసిన మొత్తాలను విశ్వవిద్యాలయ విరాళాల సంఘ, న్యూఢిల్లీ ఖాతాలో జమచేసినట్లు అదేవిధంగా వివిధ ప్రాజెక్టులలో ప్రణాళిక నిధులలో, ప్రత్యేక నిధులలోరావాల్సిన మొత్తాలు కూడా విడుదల చేయాలని రిజిస్ట్రార్ ఈ సమావేశంలో తెలిపారు. రిజిస్ట్రార్ వెంట విశ్వవిద్యాలయ యుజీసీ యూనిట్ సహాయ రిజిస్ట్రార్ రామా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛగురుకుల కార్యక్రమంలో మొక్కలునాటిన జ్యోత్స్న

జనగామ టౌన్, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):

జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట మహిళ గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలలో స్వచ్ఛగురుకుల కార్యక్రమంలో ఐదవరోజు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఆర్టీసీ బస్‌డిపో మేనేజర్ జ్యోత్స్న పాల్గొన్నారు. అనంతరం కాళోజీ జయంతి ఉత్సవాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హరిప్రియ, వైస్‌ప్రిన్సిపల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆయన రచనలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆయన రచనలు అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించి ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాళోజీ ఆయన తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలుగ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఇతర ఉద్యమాలలో ఆయన తెగింపు రచనలు స్ఫూర్తిదాయకం అయినవన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆజాదికి అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీలలోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ తో సహా బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విరమణ లేని వృత్తి అధ్యాపక వృత్తి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):



విరమణలేని వృత్తి అధ్యాపక వృత్తి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వ విద్యాలయ బోటనీ డిపార్ట్ మెంట్‌లో విభాగ అధిపతి డాక్టర్ మహమ్మద్ ముస్తఫా అధ్యక్షతన డాక్టర్ ఎం.సురేఖ పదవీ విరమణ సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ఒంట్లో శక్తి, శ్వాస ఉన్నంత కాలం బోధనా, పరిశోధన చేయవచ్చునని, తనవిజ్ఞానాన్ని సమాజానికి వివక్ష లేకుండా పంచే వృత్తి అధ్యాపక వృత్తి అన్నారు. అనంతరం డాక్టర్ సురేఖ దంపతులను శాలువా, జ్ఞాపిక, బొకేతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపకులపతి ఆచార్య విద్యావతి, విశ్రాంత ఆచార్యులు ఆచార్య బీర బహదూర్, ఆచార్య సీతారాంనాయక్, బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

శాయంపేట, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):

శ్రీకాళోజీ నారాయణరావుజయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక శాయంపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆయన చిత్రపటానికి హెచ్ఎం సీతాలక్ష్మీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సీతాలక్ష్మీ, ఉపాధ్యాయురాలు కరుణ, శంకర్నాయ్, వినోల్య, కల్పన, నాగలత, లీలావతి, యోగిత, కవితకుమారి, విద్యార్థినిలు పాల్గొని నివాళులర్పించారు

## ముస్లిం మైనార్టీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

జనగామ టౌన్, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):



జనగామ ముస్లింల ప్రతి నిధి బృందం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని శుక్ర వారం ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా నిర్వ హించిన సమావేశంలో ముస్లిం మైనార్టీల సమస్యల గురించి ప్రస్తావించి విన్న వించగా, వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు ముస్లింల ప్రతినిధి బృందం సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా వినతిపత్రంలో జనగామ ముస్లింలకు ఫంక్షన్‌హాల్ మంజూరు చేయాలని, అలాగే ముస్లింల శ్మశాన వాటికకు కనీసం ఐదుఎకరాల భూమిని కేటా యించాలని, ముస్లింల అంత్యక్రియల కోసం అక్రీసఫర్‌వాహనం అంది ంచాలని, జనగామ జిల్లానుంచి ప్రతి సంవత్సరం అనేకమంది యాత్రికులు హజ్‌కోసం వెళ్లుతున్నారని, యాత్రికులకు శిక్షణ, మద్దతును అందించేందు కుగాను మినీ హజ్ హౌస్‌ను నిర్మించాలని, ఇమామ్ మౌజన్‌లకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. 8వ వార్డుకౌన్సిలర్ సమద్,కోఆప్షన్ సభ్యులు మసి ఉర్ రహమాన్, ముజ్జహిదుద్దీన్, ఎండి.సిరాజ్, ఎండి.ఎక్బాల్, ఎండి.ఘౌసీ, ఎండి.గులాం, ఎండి.యాకూబ్‌పాషా, హమీద్ పాల్గొన్నారు.




## నీట్ ఫలితాల్లో ఫైన్ విద్యార్థుల ప్రభంజనం

హన్మకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త



నీట్-2022 ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఫైన్ కళాశాల విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కన బరిచినట్లు ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్, డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమలు తెలిపారు. గురు వారం విడుదల చేసిన నీట్ ఎంట్రెన్స్ ఫలితాల్లో ఫైన్ జూనియర్ జాతీయ స్థాయి సాధించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్, జేఈఇ మేయిన్స్ అడ్వాన్స్‌లలో అత్యుత్తమైనటువంటి శిక్షణను అందజేస్తుందన్నారు. జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు 568 మార్కులు సాధించిన ఆకుల శ్రీజను అభినందించారు. అలాగే జడి రిషిక 539, తోట సహస్ర 473, సీహెచ్ ప్రాథమ్ 470, కిరణ్‌నాయక్ 416, మహమ్మద్ ఇర్ఫాన్ జమాల్ 404 మార్కులు సాధించడంతో పాటు 20మంది విద్యార్థులకు 300లకు సపైగా ఫలితాలుసాధించారని చైర్మన్ తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫైన్ విద్యాసంస్థల ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్‌యాదవ్, జూనియర్ కాలేజ్ డైరెక్టర్ రంగనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజుగౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడులో బీసీల ఆత్మీయసభను విజయవంతం చేయండి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



ఈ నెల 11న మునుగోడులో జరిగే బీసీల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని రాంనగర్‌లో సంఘం జిల్లా కార్యాలయములో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు టికెట్ ఇవ్వని పక్షంలో, పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థిని నిలబెట్టి భారీ మెజార్టీతో గెలుపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంత బిడ్డ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు ఘనంగా ఆత్మీయ సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. ఈసభకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీలు పెద్ద ఎత్తున హాజరై బీసీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారపు యాకయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్‌కుమార్, చిర్ర రాజుగౌడ్, పంజాల మధు, కానసాగి అశోక్‌గౌడ్, తంగళ్లపెల్లి రమేష్, రాసురి రాజేష్, బుర్ర శ్రీనివాస్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విరమణలేని వృత్తి అధ్యాపక వృత్తి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త):

విరమణలేని వృత్తి అధ్యాపక వృత్తి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోటనీ డిపార్ట్‌మెంట్‌లో విభాగ అధిపతి డాక్టర్ మహమ్మద్ ముస్తఫా అధ్యక్షతన డాక్టర్ ఎం.సురేఖ పదవీ విరమణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ఒంట్లో శక్తి, శ్వాస ఉన్నంత కాలం బోధనా, పరిశోధన చేయవచ్చునని, తనవిజ్ఞానాన్ని సమాజానికి వివక్ష లేకుండా పంచే వృత్తి అధ్యాపక వృత్తి అన్నారు. అనంతరం డాక్టర్ సురేఖ దంపతులను శాలువా, జ్ఞాపిక, బొకేతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపకులపతి ఆచార్య విద్యావతి, విశ్రాంత ఆచార్యులు ఆచార్య బీర బహదూర్, ఆచార్య సీతారాంనాయక్, బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మూడుచెక్కలపల్లి గర్ల్స్ నర్సంపేటలో రాష్ట్రీయ బాల స్వస్థీయ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కవిత మాట్లాడుతూ విద్యార్థులు అందరు ఈ వైద్యపరీక్షలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్, వారి యొక్క సిబ్బంది వంద మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. రాష్ట్రీయ బాలస్వస్థీయ వైద్య బృందం సంవత్సరానికి ఒకసారి ప్రతి పాఠశాల, కళాశాలను సందర్శించి వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్ రాహుల్, డా.రవళి, వైద్య సిబ్బంది జూలేక, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.సుమలత, ఏఎన్ఎం ఎం.అంజమ్మ, అధ్యాపక బృందం, సిహెచ్ సునిత, కవిత, రాజేశ్వరి, మౌనిక, బేబి, పీడీ బి.ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఎర్రబెల్లికి వినతి



**నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** గత 47 రోజులు నిరవదిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలు బుదవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని, 47 రోజుల కొనసాగుతున్న నిరవదిక సమ్మెలే 25మంది వీఆర్‌ఏలు మనస్థాపానికి లోనై మృతిచెందారని, వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేసి, 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల జేఏసీ జిల్లా కార్యదర్శి బానోతు వీరన్న, వీఆర్‌ఏల జిల్లా అధ్యక్షులు బైరబోయిన ఐలేష్, డివిజన్ అధ్యక్షులు శీలం రాజు, రవీందర్, బిక్షపతి, బిర్రు సునిల్‌కుమార్, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## బాలలకు పోషకాహారంతోనే ఆరోగ్యం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** బాలలకు ఎప్పటికప్పుడు పోషకాహారం అందించడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యం, దేహదారుద్యం పెరుగుతుందని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం పోషకఅభియాన్, పోషణ మాసం కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎసిడిపిఓ హేమలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా అంగన్‌వాడీ టీచర్లు అనేక రకాల పోషకాలతో కూడిన వంటకాలను తయారు చేసి కార్యక్రమంలో అందించారు. ముందుగా ప్రజలకు అవగాహన కలిగే విధంగా రంగవల్లి ద్వారా రాష్ట్రీయ పోషమహా కార్యక్రమాన్ని నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోషకాహారా ప్రాముఖ్యాన్ని తెలుసుకొని అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాన్ని నిత్య జీవితంలో తీసుకోవాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు పోషకాహారానికి సంబందించిన ప్రాముఖ్యతను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వికలాంగుల బాలికలకు పోషకాహార న్యూట్రీషన్ కిట్లను ఎంపిపి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, సూపర్‌వైజర్లు, ఝాన్సీరాణి, రమాదేవి, అంగన్‌వాడి సంఘం మండల అధ్యక్షురాలు పి.వెంకటలక్ష్మి, తల్లులు, కిషోరబాలికలు మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు ప్రజాకవి కాళోజి నారాయణరావు అని నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం స ందర్భంగా ప్రజాకవి,ప్రముఖ తెలుగు రచయిత,తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ కాళోజి నారాయణరావు 108 జయంతి పురష్కరించుకుని నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన సేవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్,మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..:** కాళోజి జయంతిని పురస్కరించుకొని నల్లబెల్లి గ్రామపంచాయతీలో కాళోజి ఫోటోకి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళోజి ప్రజా జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. కాళోజి జయశంకర్‌సార్ వరంగల్ బిడ్డలు కావడం మన అదృష్టమన్నారు.ఆయన జయంతిని మన తెలంగాణ ప్రభుత్వ బాషా దినోత్సవంగా జరుపుతూ గౌరవిస్తుందని అన్నారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి మన ముఖ్యమంత్రి కేసిఆర్ కాళోజిపేరు పెట్టారని గుర్తు చేశారు. రజాకార్ల నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం ఎత్తిన దీశాలి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు ఇచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి





సాధనపల్లి ధర్మేందర్, అనగారిన వర్గాల వ్యవస్థాపకులు అధ్యక్షులు పరికి కోర్నెల్, పరికి నవీన్, పొడేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కొండైల్‌పెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడుత రాజేందర్ అధ్యక్షతన నేడు కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలుగా బాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్‌రెడ్డి,, పంచాయతీ కార్యదర్శి రాకం విష్ణు, పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట కిషన్, గ్రామస్తులు వీరారెడ్డి, విజయ్, హరిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పద్మవిభూషన్ కాళోజి నారాయణరావు జయంతి, తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగాన్ని పురస్కరించుకొని ఇంచార్జి ప్రిన్సిపల్ చందా రమణాకర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ యం.బాబు, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలుగు, ఉర్దు, హిందీ,మరాఠీ, కన్నడ ఇంగ్లీషు బాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వంగ్య కవిత్వం, వ్రాయడంలో కాళోజిదిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలిన సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించిన ప్రజాకవిగా కీర్తిగడించాడన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## నాణ్యమైన భోజనాన్ని బాలికలకు అందించాలి

### - విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - తహసీల్దార్ మంజుల



**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మెనూ ప్రకారం బాలికలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని నల్లబెల్లి తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పరిసరాలను పరిశీలించడంతో పాటు వంట గదిలోని భోజన నాణ్యతను ఆమె తనిఖీ చేశారు. అనంతరం గిడ్డంగి, తరగతి గదులను, భోజన శాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం అందించే విషయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వార్డెన్‌తో పాటు ఉపాధ్యాయులను ఆదేశించారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై సంబందిత శాఖ అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు వైద్య శిబిరాన్ని పాఠశాలలో నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె పేర్కొన్నారు. కూరగాయలు ఎప్పటికప్పుడు తాజాగా ఉన్నవాటినే కొనుగోలు చేసి వాటిని ఆహారంగా అందించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల మధ్య సహపంక్తి భోజనం చేశారు. వీరి వెంట స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, ఆర్ఐ రాజేంద్రపసాద్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలం సీజన్‌లో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముచ్చింపుల తండా సర్పంచ్ రవళిత గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సీజనల్ జ్వరాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో పాటు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కొంతమందికి రక్తపూతలు సేకరించి అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవళిత మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటిపరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతిని నిర్వహించాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని అన్ని శాఖలతో పాటు అన్ని సంఘాలు నిర్వహించాలని మండల రజక సంఘం బాధ్యులు రాపాల లక్ష్మీనారాయణ కోరారు. శనివారం జరిగే ఈ వర్ధంతి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**ఖానాపురం, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** ఖానాపురం మండల కేంద్రంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా 9 రోజులు ఘనంగా పూజలు నిర్వహించి శుక్రవారం నిమజ్జన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బొజ్జ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా గణపయ్యకు యువత ఆటపాటలతో కోలాహలం చేస్తూ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సామాజిక చైతన్యాన్ని పురికొల్పే కవి కొండ్లె శ్రీనివాస్

**-- కవిత్వంతో అన్యాయాన్ని నిలదీయాలన్న ఆరాటం**

**-- కవిచక్ర, కవిరత్నగా వరించిన బిరుదులు**

**-- జాతీయస్థాయి కవిసమ్మేనాల్లో దక్కిన అరుదైన అవకాశం**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*

మనిషికి మనిషికి మధ్య అపనమ్మకాలు అవసరమా అని..! వల్లమాలిన తప్పులు చేస్తూ మనం పొందే ఆనందంలో ఎన్ని హృదయాలు భగ్గుమంటున్నాయో, ఎన్ని జీవితాలు అయోమయంలో పడిపోతున్నాయో..! అని తెలుసుకోలేక మనం ఆనందంగా ఉంటే సరిపోతుందనే భావనతో సమాజ శ్రేయస్సును మరిచిపోతున్నామని ఆవేదన చెందుతున్నాడు ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక చైతన్యమూర్తి..సమాజానికి స్ఫూర్తి ప్రదాత, ఉత్తమ సంస్కారానికి ఆదర్శకులు,తన కవిత్వంతో కుల్లు సమాజం మారాలని తపన పడే కవి కొండ్లె శ్రీనివాస్..మనిషితనం లేని కొందరు మేం మంచి చేశామని గొప్పలు చెప్పుకుంటూ శూన్యపు స్థితిలో బ్రతికే బ్రతుకు బతుకు కాదంటాడు.మనల్ని మనం మభ్యపెట్టుకోకుండా శ్రేయోమార్గం వైపు పయనించాలని సూచిస్తున్నాడు శ్రీనివాస్.కవిత్వ ప్రక్రియలో దశాబ్ద కాలంగా తమ అసాధారణ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ,నమ్మిన సిద్దాంతాలను ఆచరణలో చూపిస్తూ ములుగు పట్టణం నుండి సాహితీ లోకంలో వెలుగొందుతున్న కొండ్లె శ్రీనివాస్ సానుకూల దృక్పథం, సహృదయత, వంటి సద్గుణాలు ఆయన సొంతం.ములుగు ప్రాంత నూతన కవుల ను,రచయితలను ప్రోత్సహిస్తూ, 500 కవితలను రాయడం విశేషం.సమాజంలోని అసమానతలపై ప్రేరణ పొందిన ఆయన సామాజిక, ఆధ్యాత్మిక, అభ్యుదయ భావాలపై ఏ అంశమిచ్చిన కవిత్వం రాసే అపారమైన అనుభవం ఆయనకు ఉంది.సమాజం పట్ల ఆయనకున్న భాద్యతను యోగ్యతా కలిగిన పండితులు అభినందించి తీరుతారంటే తన కవిత్వంలో ఎంత ఘాడత, ఎంత ప్రేరణ ఉందో అర్థమవుతుంది.తెలంగాణ ప్రజలకు జరిగిన రాజకీయ మోసాన్ని ఎండగడుతూ రాసిన కవితలు అందరినీ ఆకర్షింపచేశాయి.యువత కలల ప్రపంచంలో తిరగడమే కాదు.వాస్తవ ప్రపంచంలోకి తొంగిచూడాలని యువతకు, యువకవులకు మార్గదర్శనం చేస్తున్నారు.ములుగు ప్రాంతం నుండి జిల్లా, జాతీయ కవి సమ్మేళనాల్లో పాల్గొని నూతన కవులకు,రచయితలకు ప్రేరణగా నిలుస్తున్న మహోన్నత వ్యక్తి కొండ్లె శ్రీనివాస్.ఏ కవితా వస్తువును తీసుకున్నా సమర్థవంతంగా రాయడం ఆయనకున్న ప్రత్యేకత.ఈ సమాజంలోని కుళ్లు కుతంత్రాలను తుడిచివేయడానికి తను పడుతున్న తపన తన కవిత్వంలో తన పరిణత వ్యక్తిత్వాన్ని చాటుతాయి.కవుల్లో



ఒరిజినల్ కవులే వేరయా అన్నట్లు తనలో అత్యున్నత విలువలు,సున్నిత మనుస్కులు, సంస్కృతి సాంప్రదాయాలకు తీసిపోని దార్శనికులు, నిరాఢంబరుడు అయిన కొండ్లె శ్రీనివాస్‌ను చదువుల తల్లి అపార కరుణను కనబర్చింది. సామాజిక స్పృహ,సాటి వారి పట్ల అభిమానం కలిగిన వ్యక్తిగా సాహితీ లోకంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు.ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న దుర్మార్గపు ఘటనలపై,సామాజిక రుగ్మతలపై, సమకాలీన అంశాలపై నిరం తరం కవిత్వం రాసే వివాద రహితుడు కవికుల సూర్యుడు, కొండ్లె శ్రీనివాస్. ఆయన పడే ఆరాటంలో నిస్వార్థ భావాలను సమాజానికి అందించాలనే తపన కనిపిస్తుంది.కవిగా తాను స్ఫూర్తిని పొంది ఇతరులకు స్ఫూర్తి కల్గించా లని ఘాడంగా నమ్ముతాడు.మసక బారుతున్న మానవ సంబంధాలను మెరుగుపరచాలని ఆరాటపడతాడు.కవులు రచయితలు నిశబ్ధంగా ఉంటే సమాజం పెడతోవ పడుతుందని,అందుకే కవులు రచయితలు నిరంతరం సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని అంటాడు శ్రీనివాస్.ప్రజల్లో ఉన్న జడత్వాన్ని వదిలించి జాగృతం వైపు పరుగెత్తించడానికి ముమ్ముందు మరింత ఘాఢమైన కవిత్వం శ్రీనివాస్ కలం నుండి జాలువారాలని కోరుకుం దాం.తనవంతుగా సాహిత్య రంగానికి సేవ చేస్తూ, సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి కృషిచేస్తూ అనేక అవార్డులను, బిరుదులను సొంతం చేసుకున్న శ్రీనివాస్‌ను ఈ ప్రాంత వెలుగురేఖగా మేధావివర్గం అభివర్ణించడం గర్వకారణం.

## పెత్తందార్లపై రచనలు చేసిన కాళోజి

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్**

*ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*

ములుగు ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ ఎమ్డీ. ఎక్బాల్ అధ్యక్షతన ఎంపీపీ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవిసుధీర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో పెత్తందార్ల పై కాళోజి అనేక రచనలు చేసి ప్రజలను ఉత్తేజ పరిచారని ఆమె పేర్కొన్నారు. నేడు కాళోజి జయంతితో పాటు భాషాదినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కాళోజి నారాయణ బహుముఖ ప్రజ్ఞాశాలని, ఆయన మనందరికీ గర్వకారణమని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు సిబ్బంది, టిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మేరుగు సంతోష్, అజారుద్దీన్, శరత్, వెంకటేశ్, ఆ క్రం, వేణు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడిలోకి గణనాధులు

**కన్నుల పండుగగా శోభా యాత్ర**

**గణనాధుల నిమజ్జనంతో గోదావరి బ్రిడ్జి పై కిక్కిరిసిన భక్త జనం**

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో పలు దేవాలయాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాధులు తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకొని భక్త జనుల సమూహంతో నవరాత్రులు ముగించుకొని శుక్రవారం విశేష జనవాహిన మధ్య కోలాటాలు, నృత్యాల నడుమ శోభా యాత్ర మండల కేంద్రంలో కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఆయా కమిటీ సభ్యులు గణనాధులను పవిత్ర గోదావరి నది తీరమైన ముళ్లకట్ట గోదావరి బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన భారీ క్రెయిన్‌ల సహాయంతో గణనాధులను గంగమ్మ ఒడిలోకి చేర్చారు. భక్త జనసమూహంతో గోదావరి బ్రిడ్జి కిక్కిరిసింది. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అశోక్ కుమార్, సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్, ఎస్ఐ (2) ఇంద్రయ్య, పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## కందాల రామయ్య సేవలు గర్వకారణం

**--- ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ వృత్తిలో అత్యున్నత పురస్కారం అయినటువంటి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు కందాల రామయ్యకు రావడం ములుగు జిల్లాకే గర్వకారణమని ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని సెప్టెంబర్ 5న డిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన కందాల రామయ్యను మర్యాదపూర్వకంగా జిల్లా విద్యాశాఖాధికారి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో శక్తివంచన లేకుండా పనిచేయాలని, ఉత్తమ సేవలు అందించే వారికే తప్పకుండా గుర్తింపు వస్తుందని అన్నారు. కందాల రామయ్య చేసిన సేవలను కొనియాడి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ కో ఆర్డీనేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి సాంబయ్య, రమాదేవి, రాజు, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, డీసీఈబి సహాయ కార్యదర్శి విక్రమ్‌రాజ్, ఉపాధ్యాయులు శ్రీను, శ్రీధర్, స్వామి, సుధాకర్, సురేందర్, పాపిరెడ్డి, కార్యాలయ సిబ్బంది కిరణ్, రవిందర్, రమేష్ పాల్గొన్నారు.






## విద్యార్ధుల పట్ల బాధ్యాతయుతంగా వ్యవరించాలి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*

గురుకుల విద్యార్ధుల పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది భాద్యతగా



వ్యవహరించాలని సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని జాకారం మిని గురుకులంలో స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు నిర్మలతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటిస్తే విద్యార్ధులు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్ధులకు భోజనం అందించాలని అన్నారు.పాఠశాలకు శానిటేషన్ పనులతో పాటు విద్యుత్ దీపాలను పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అన్నారు.పంచాయితీ నుంచి పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లత, పూల్‌బాయి,రజిని, శ్రీలత, అనిత సిబ్బంది పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

**వైఎస్సార్‌టిపి యూత్ జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి**

*ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*

విద్యార్హతలు లేకుండా డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిన అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌టిపి జిల్లా యువజన అధ్యక్షులు అన్న తిరుపతి అధికారులను డిమాండ్ చేశారు. ఎలాంటి విద్యార్హతలు లేకున్నా జిల్లా పరిధిలోని వివిధ శాఖల్లో అధికారులతో కుమ్మక్కై ఉద్యోగాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు. లోకల్ ఏజెన్సీలకు ఇవ్వకుండా నాన్ లోకల్ ఏజెన్సీలకు ఇవ్వడం వలన వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విచారణ జరిపి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేస్తామని ఆయన హెచ్చరించారు.



## జంగాలపల్లి పాఠశాలలో కాళోజి జయంతి

**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** కాళోజి నారాయణ జయంతి వేడుకలు ములుగు మండలంలోని జంగాలపల్లి లో శుక్రవారం ఘనంగా జరిగాయి. కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజి జైలు జీవితంపై తెలుగు భాషోపాధ్యాయులు శ్రీనివాసాచారి, ఎండీ హమీద్, కృష్ణమూర్తి, సంధ్యారాణి, మమత, రామకృష్ణ, వనిత, శ్రీలత, రాజు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విదా ్యర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కాళోజి తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని

## బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు కాళోజి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:** కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల ప్రజల ఉద్యమ ప్రతిధ్వని అని, బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కాళోజి జయంతి సందర్భంగా వరంగల్, హన్మకొండలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు, కాళోజిగా, కాళన్నగా సుపరిచితులు. కాళోజి తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమ ప్రతిధ్వని. పుట్టుక, చావులు కాకుండా బతుకంగా తెలంగాణ కిచ్చిన మహనీయుడు కాళోజి. తెలంగాణ వైతాళికుడు కాళోజి. అనాడు నిజాం నిరంకుశత్వానికి అరాచక పాలనకి వ్యతిరేకంగా కలం ఎత్తాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు. కాళోజి 1914, సెప్టెంబర్ 9న కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని అతని తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజి తెలుగు, ఉర్దు, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు బాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడన్నారు. బిజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజి కుటుంబం మడికొండలో స్థిరపడిందన్నారు. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలు శిక్ష అనుభవించిన గొప్ప ఉద్యమ నేతన్నారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు కాళోజీ నగర బహిష్కరణకు గురయ్యాడన్నారు. భారత ప్రభుత్వం అత్యున్నత పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. సామాన్యుడే నా దేవుడు అని ప్రకటించిన కాళోజి 2002 నవంబర్ 13న తుది శ్వాస విడిచాడు. కాళోజి మరణానంతరం అతని ప్రార్ధివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేశారన్నారు. కాళోజి జన్మదినాన్ని సీఎం కేసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ బాషా దినోత్సవంగా గౌరవిస్తున్నాదని. ప్రతి ఏటా ప్రముఖ కవులను గుర్తించి కాళోజి అవార్డులతో గౌరవిస్తుందని, సీఎం కేసిఆర్ వరంగల్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ యూనివర్సిటికి కాళోజి పేరుపెట్టారు. అలాగే హన్మకొండ పట్టణంలో కాళోజి కళాక్షేత్రం పేరిట ఆడిటోరియంను నిర్మిస్తున్నారన్నారు. ఎన్నో ఉద్యమాలతో, తన ఎన్నో రచనలతో తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచి తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ప్రధానపాత్ర పోషించిన యోదుడని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఈ వేడుకల్లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత అంపశయ్య నవీన్, వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే బండా ప్రకాష్, ఎమ్మెల్యే బడితెల సతీష్‌బాబు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కూడా చైర్మన్ సుందర్‌రాజ్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు బి.గోపి, రాజీవ్‌గాంధీ హన్మంతు, కాళోజి శిష్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు

## ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామాలలో మావోయిస్టులకు ఆశ్రయం కల్పించడం కాని, వారికి సహకరించడం కానీ చేయవద్దని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కోరారు. మండలంలోని అటవీప్రాంత గ్రామాలైన మట్టెవాడ, ఊట్ల గ్రామాలను శుక్రవారం సందర్శించి ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాల్లో అలజడి సృష్టించేందుకు మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని, దానిని తిప్పికొట్టాలంటే ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. అనుమానాస్పద స్థితిలో ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మావోయిస్టులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులు పిలిస్తే పలికే విధంగా అందుబాటులో ఉంటారన్నారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే 100 నంబర్‌కి ఫోన్ చేస్తే ఐదు నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుంటున్నారని అన్నారు. ప్రజలు పోలీసుల సేవలను ఉపయోగించుకోవాలని, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూసుకునే భాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. వర్షంలో కూడా ఎస్పీ ఆయా గ్రామాలలో పర్యటించారు. ఎస్పీ వెంట డిఎస్పీ సదయ్య, గూడూరు సిఐ యాసిన్, ఎస్ఐలు సతీష్, నగేష్, ఉపేందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పలు ఆశ్రమ పాఠశాలలను పరిశీలించిన డీఈవో

**పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం, టీఎస్ఎంఎస్ పాఠశాల, హాస్టళ్లను జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి శుక్రవారం పరిశీలించారు. కస్తూర్భా పాఠశాలలో విద్యార్థుల సెఫ్టీ, సెక్యూరిటీలో భాగంగా ప్రహారీగోడ సీసీ కెమెరాలను, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.అనంతరం తరగతి గదిలో ఉపాధ్యాయిని యొక్క భోదనను పరిశీలించారు. విద్యార్థినీలను వారికి అందిస్తున్న భోజనం, పుస్తకాలు, తరగతుల నిర్వాహణ గురించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వంట శాల, భోజనం, కూరగాయలు, సరుకులు నిల్వ చేయు ప్రదేశాన్ని గమణించారు. విద్యార్థులందరికి ఒక జత యూనిఫాం, పుస్తకాలు అందించినట్లు గమణించారు. విద్యార్థినీల యొక్క డార్మేటరని, డ్రైనేజి, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఏఎన్ఎం యొక్క హెల్త్ రికార్డును పరిశీలించి సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం టీఎస్ఎంఎస్ పాఠశాల, హాస్టళ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమల పంతులు, జడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్, సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, ఎంఇవో చదువుల సత్యనారాయణ, కేజీబివి స్పెషల్ ఆఫీసర్ మాధవి, టిఎస్ఎంఎస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా ‘ కాళోజీ ’ జయంతి వేడుకలు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రజా కవి ‘కాళోజీ నారాయణరావు’ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్), గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణిలు కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృ భాష తెలుగును మరువరాదని తెలిపిన మహానుభావుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు డాక్టరేట్ మరియు పద్మభూషన్ పొందిన మహనీయులని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం కాళోజీ పుట్టిన రోజు అయిన సెప్టెంబర్ 09 ని తెలంగాణ బాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

# భాష, యాస సాంప్రదాయాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కాళోజి



## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**

తెలంగాణ భాష, యాస సాంప్రదాయాలను కాపాడేందుకు పోరాడిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రాంత అస్తిత్వం, భాష, తెలంగాణ యాస కోసం దీర్ఘకాలిక పోరాటం చేశారని, పద్మ విభూషణ్ గ్రహీత అయినవారి జీవిత చరిత్రను భావితరాలకు తెలియచేయాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. సామాజిక కార్యకర్తగా నిరాడంబర రాజకీయవేత్తగా, కవి, రచయితగా అందించిన సేవలను తెలుసుకోవడంతో పాటు రచనలు చదవడం ద్వారా పూర్తి స్థాయిలో వ్యక్తిత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, శిక్షణా కలెక్టర్ పరమర్ పింకేశ్వర్ కుమార్ లలిత్ కుమార్, జిల్లా అధికారులు సన్యాసయ్య, సాయిబాబా, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ కార్యాలయంలో

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రేల జనార్ధన్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బది, పాల్గొన్నారు.



# పబ్లిక్ సర్వీసు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖాధికారులు, ప్రైవేట్ విద్యాసంస్థల బాధ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సీ పరీక్షలకు 31 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఇందులో 11 ప్రభుత ్వ విద్యా సంస్థలు, 20 ప్రైవేట్ విద్యా సంస్థలు జిల్లాలో సుమారు 7,806 మంది పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అధికారులు అబ్దుల్ హై, సత్యనారాయణ, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, పాల్గొన్నారు.



# సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16,17,18 తేదీలలో 75వ వజ్రోత్సవం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి స్తానిక విద్యాజ్యోతి డిగ్రీ కాలేజీ వరకు 15వేల మందితో జాతీయజెండాలతో నిర్వహించే ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసే సమావేశ స్థలాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వజ్రోత్సవ వేడుకలకు ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉండాలని అధికారులకు సూచించారు. ర్యాలీలో పాల్గొనే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సరియైన భోజన వసతి కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీసీపీ సీతారాం, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఏసీపీ రఘుచందర్, తహసీల్ధార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ అర్జున్, రవీందర్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పూర్తి



## భారీగా తరలివచ్చిన గణనాథులు పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, ఏసీపీ, కార్పోరేటర్లు

**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువును సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా తొలి భారీ గణనాథుని ప్రతిమలను నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 రోజుల పాటు నియమ నిష్టలతో గణపతి నవరాత్రులను విశిష్ట పూజలతో పూజించిన ఆ గణనాథులను అంతే భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు నిబంధనల ప్రకారం తగు జాగ్రత్తలు పాటించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం సాఫీగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ముఖ్యంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు గత 5 రోజులుగా పర్యవేక్షిస్తూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. నిమజ్జనానికి విచ్చేసిన గణపతి ప్రతిమలను తగు జాగ్రత్తల మధ్య సమయస్ఫూర్తితో నిమజ్జన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంల్ ఏసీపీ కలోకట గిరికుమార్, కార్పోరేటర్లు సురేష్ కుమార్ జోషి, సిద్ధం రాజ, ఇంతేజార్‌గంజ్ సీఐ డి.మల్లేష్ యాదవ్, ట్రాఫిక్ సిఐ జి.బాబులాల్, డివిజన్అధ్యక్షులు సోల రాజు గణపతి, అధికారులు, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి విశేష సహస్ర దీపాలంకరణతో నిమజ్జనం

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ మొదటి బ్యాంక్‌కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా యూత్ అసోసియేషనన వరంగల్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తొమ్మిదవ రోజు పూర్తి కావడంతో శుక్రవారం సహస్ర దీపాలంకరణ మహోత్సవాన్ని మహిళలు పెద్ద ఎత్తున నిర్వహించి ఆ గణనాథుని నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమ్రాతి నిర్మల, తోట స్వరూప, తోట శ్రీలత, మౌనిక, తోట సౌజన్య, శాంతి, అన్షిత, వీరితోపాటు యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు .

## నిమజ్జన గణనాథులకు ఘన స్వాగతం పలికిన విశ్వహిందూ పరిషత్

గ్రేటర్ వరంగల్ మహానగరం పోచమ్మమైదానం జంక్షన్‌లో విశ్వహిందూ పరిషత్ వారు ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు ముగించుకొని నిమజ్జన కార్యక్రమానికి వచ్చు భక్తులు, గణపతి మండప నిర్వాహకులను అభినందిస్తూ భారతీయసంస్కృతిని సాంప్రదాయ పద్ధతులను, మన ఆచారాలను తెలియజేస్తూ స్వాగతం పలకడం జరుగుతుందని ఈ నేపద్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జనానికి చిన్న వడ్డెపల్లి చెరువుకు విచ్చేస్తున్న భక్తులను ఉత్సాహపరుస్తూ వారికి సదుపాయాలను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్, బీజేపి జిల్లా అధికారప్రతినిధి రాకేష్ రెడ్డి. బోడ విజయ్ కుమార్, రఘునారెడ్డి, తౌటం తిరుమలేష్, ధర్మపురి రామారావు, పాక సుధాకర్, ఆడెపు వెంకటేష్, కూచన క్రాంతి కుమార్, బీజేపి జిల్లా నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ట్రై సిటీలో రెండవ అత్యుత్తమ బహుమతిని అందుకున్న కళ్యాణి నగర్ గణపతి ఉత్సవ సమితి

**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో ట్రైసిటీ నగరంలో సుమారు నాలుగువేల మండపాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్‌లోని కళ్యాణి నగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వమించిన గణనాథునికి జిల్లా విశ్వహిందూ పరిషత్ నుంచి రెండవ అత్యుత్తమ బహుమతిని కళ్యాణి నగర్ ఉత్సవ సమితికి విష్ణుప్రియగార్డెన్‌లో అంగరంగ వైభంగా జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఈ బహుమతిని వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ హన్మకొండ కాజీపేట నగరాల్లో సుమారు 4వేల మండాపాల్లో కళ్యాణి నగర్ గణనాథునికి రెండవ బహుమతిని అందించినందుకు మా ఉత్సవ కమిటీ తరుపున విశ్వహిందూ పరిషత్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు



తాటికొండ లక్ష్మయ్య, దేశభక్తుల రమేష్, మావురపు విజయభాస్కర్‌రెడ్డి, అనంతుల కుమారస్వామి, శ్రీరామ్ చంద్రమౌళి, వంగాల మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట రోడ్ వర్తక సంఘం నిత్య అన్నదాన కార్యక్రమాలు విజయవంతం



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పోచమ్మ మైదానంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వరుసగా తొమ్మిదిరోజులపాటు నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాల్లో గీతావిజయ భాస్కర్‌రెడ్డి, పద్మ పరమేష్, ప్రమీల రాధిక సందీప్ మహంకాళి విశ్వనాథం సన్స్, మాధవి అశోక్ కుమార్, అరుణ రమేష్, లక్ష్మి చంద్రశేఖర్, ఆడెపు స్వరూప రవీందర్, ఉమాదేవి విజయభాస్కర్ రెడ్డి లక్ష్మినారాయణ ఫ్లైవుడ్, శిరుపావర్మ మాధవ్, భాగ్యలక్ష్మి నాగరాజు, లావణ్య ప్రభాకర్, రమాదేవి అశోక్, వీరి ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు జగదీష్ క్యాటరింగ్ వారి వివిధ రకాల పిండివంటలతో సుమారు 12000 వేల మందికి గణనాతుని అన్నప్రసాదాలు భక్తులకు అందించారు. కుల మతాలకు అతీతంగా గత మూడు సంవత్సరాల నుంచి విగ్రహ దాతగామైనార్టీ నాయకులు ఎండీ అహ్మద్ పాషా అందిస్తున్నారు. ఈ సందర్భంగా శాశ్వత అధ్యక్షులు లయన్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పూర్తి

నవరాత్రుల్లో భాగంగా వినాయకునికి భక్తిశ్రద్ధలతో విశిష్ట పూజలు నిర్వహించడంతో పాటు గణపతి ఉత్సవాల్లో భాగంగా నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని సేవలోమనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని, అలాగే శుక్రవారం వర్తక సంగం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో గణనాథున్ని నిమజ్జనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాల్లో కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి, ప్రశాంత్, పూర్ణచందర్, శశికుమార్, రాము, బి.రాజు, నిజామ్, సంతోష్, టి.రాజు, వినోద్, యాదగిరి, బన్ను, స్థానికులు, తదితరులు పాల్గొని గణపతి నవరాత్రులను విజయవంతం చేశారు.




# 'వాగ్దేవిలో' సినిమా బృందం సందడి

## వరంగల్ అంటే చాలా అభిమానం 'నేను మీకు బాగా కావాల్సిన వాడిని' సినిమా హీరో కిరణ ్





**మామునూర్, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని 17వ డివిజన్ బొల్లికుంటలో గల వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో నేను మీకు బాగా కావాల్సిన వాడిని సినిమా ప్రీ రిలీజ్ ప్రమోషనల్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. సినిమా హీరో కిరణ ్, హీరోయిన్ సోను ఠాగూర్, డైరెక్టర్ గాదె శ్రీధర్ పాల్గొని విద్యార్థుల కేరింతల నడుమ కళాశాలలో సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో కిరణ ్ మాట్లాడుతూ నెల 16న నేను మీకు బాగా కావాల్సిన వాడిని సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని ఈ సినిమాను అందరూ ఆదరించాలని కోరారు. వరంగల్ అంటే నాకు చాలా అభిమానం ఇక్కడి ప్రేక్షకులు నేను తీసిన ప్రతి సినిమాను ఆదరిస్తున్నారన్నారు. మీకు చాలా రుణపడి ఉంటానన్నారు.

ప్రతి సినిమా లాగానే నేను మీకు బాగా కావాల్సిన వాడిని సినిమాను ఆదరించాలని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సినిమా హీరో కిరణ ్‌తో కళాశాల విద్యార్థులు సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి పోటాపోటీగా సందడి చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ చందుపట్ల వాణిదేవి, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ తిరుపతిరావు, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ శశిధర్, అధ్యాపకులు ప్రభాకర్, బర్కత్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, విద్యార్థులు, కళాశాల బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

**ఐనవోలు, ప్రభాతవార్త**

మండలంలోని కొండపర్తి గ్రామ పంచాయితీ ఆవరణంలో సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమణి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ఎందరికో స్పూర్తి నింపారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిరటి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ సభ్యుడు భూపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రకాశం, జేశ్వంతరెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న ఎస్‌బీఐ జనగామ

***జనగామ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:***

బ్యాంకింగ్ రంగంలో అధునాతన సేవలు అందిస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఇండ్ల సరిత ఆధ్వర్యంలో జిల్లాకేంద్రం వీవర్స్‌కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్నారు.



కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీఎస్‌ఆర్ జనగామ బ్రాంచ్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం అసౌకర్యాల నడుమతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండటానికి గుర్తించిన బ్యాంకు వారు పాఠశాలను దత్తత తీసుకుని యేడాది పాటు పాఠశాలకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను సమకూర్చనుంది. ఇందుకుగాను తొలుత పాఠశాల విద్యుత్‌సమస్య, డ్రింకింగ్‌వాటర్, స్మార్ట్‌క్లాస్‌రూమ్స్, మెరుగైన వసతులతో కూడిన బెంచీలు, టాయిలెట్స్ వంటి అధునాతన సౌకర్యాలు కల్పించేందుకు ధృఢసంకల్పంతో పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం బ్రాంచ్ మేనేజర్‌సరిత పాఠశాలను సందర్శించి అవసరమైన వసతులను అడిగి ఈ సందర్భంగా మేనేజర్ సరిత మాట్లాడూతూ ప్రతీ ఒక్కరికి విద్య చాలా అవసరమని, విద్యార్థులందరు మంచి విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

***జఫర్‌గడ్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:***

జఫర్‌గడ్ మండలకేంద్రానికి చెందిన టీఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు ఎండి.ముజీబ్‌సోదరుడు ఎండి.అజీమ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సందర్శించి అజీమ్ చిత్రపటానికి నివాలులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలకేంద్రం శివారు వడ్డెగూడెం గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలయ్య ఎల్లయ్య తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించాఉ. కార్యక్రమంలో కులమోహన్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన అన్నబోయిన భిక్షపతి, రేగడితండా సర్పంచ్ భూక్యరవి పార్వతి, రైతుసమన్వయ సభ్యుడు భూక్యబాలాజీ, మైనార్టీ సభ్యులు మహబూఅలీ, ఎండి.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు..

## - కాళోజీ విగ్రహం కలెక్టరేట్ ముందు ప్రతిష్ఠించాలి

***జనగామ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:***

ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజి నారాయణరావు నిలువెత్తు విగ్రహం జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు ప్రతిష్ఠించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనగామ జరసం కవులు ప్రభుత్వాన్ని కోరారు. కాళోజి జయంతి సందర్భంగా జరసం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జనగామ జిల్లాకేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ ధిక్కార స్వరానికి ప్రతీక కాళోజీనారాయణరావు అని అన్నారు. జరసం ప్రధాన కార్యదర్శి ఆకుల వేణుగోపాలరావు కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు 11వార్డులో కాళోజీ విగ్రహం ఏర్పాటుచేశారని, దానిముందు పార్కుకోసం కేటాయించిన స్థలంలో కాళోజీ పార్కును వెంటనే ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కాళోజీ విగ్రహంతోపాటుగా జయశంకర్‌సర్, మహాత్మాజ్యోతి భా పూలే, సావిత్రిభాయ్ పూలే విగ్రహాలను కూడా జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు ఏర్పాటుచేయాలని, మహానుభావుల విగ్రహాల కోసం కవులు, కళాకారులు కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. కార్యక్రమానికి కవి చాపల మహేందర్ అధ్యక్షత వహించగా, అధ్యక్షులు అయిలా సోమనర్సింహాచారి, కార్యదర్శి ఆకుల వేణుగోపాలరావు, పొట్టబత్తిని భాస్కర్, నక్కసురేష్, జి.కృష్ణ, డాక్టర్ వేముల సదానందం, మల్యాల జనార్ధనచారి, కీర్తినర్సయ్య పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు నిత్యం పరుల క్షేమంకోసం పరితపించారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో అమరవీరుల స్థూపంవద్ద కాళోజీనారాయణరావు జయంతి సందర్భంగా కాళోజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కాళోజి హత్యం, తెలంగాణయాసకు భాషకకు, భావుకతకు ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలోజనగామ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌వడ్డెపల్లి మల్లారెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, కనకయ్యగౌడ్,పార్టీ మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, మండల అధ్యక్షురాలు మద్దికుంట రాధారెడ్డి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

కాళోజీ బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన సేవలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సహకారంతో తాను ఈరాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరంగల్‌కి కాళోజీనారాయణరావు పేరుమీద కాళోజీ హెల్త్ యూనివర్సిటీని తీసుకరావడం తన రాజకీయ జీవితానికి ఒక కలికితురాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, కుడా అడ్వయిజరి కమిటీ మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:**

మండలంలోని నర్సింగపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దండంపల్లి శ్రీలత సోమయ్య ఆధ్వర్యంలో కాళోజినారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సందీప్, దేశగాని సతీష్‌గౌడ్, సీఎరజిత, సిహెచ్.శ్రీకాంత్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రామవరం గ్రామపంచాయతీలో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సిందెరామోజీ, సర్పంచ్ మందుల శిరీష్ మల్లేశ్, పంచాయతీ సెక్రటరీ అంగన్‌వాడీ టీచర్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. లక్ష్మక్కపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్‌రావుల ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామ్‌కోటినాయక్, ఉపసర్పంచ్ గుండోబోయిన ఉప్పలయ్య, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ఉప్పలయ్య, కార్యదర్శి రమేష్, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

మండలంలోని ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కిషన్‌కుమార్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావును కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్, వెంకటపతి వెంకటేశ్వర్లు, యశ్వంత్, దిలీప్‌కుమార్, మనోహర్ పాల్గొన్నారు.











# నా పిల్లలను నాకు అప్పగించండి..

***స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:***

పోలీసు అధికారులు స్పందించి తన పిల్లలను తనకు అప్పగించాలని బాధితురాలు పాసర్లపూడి అంబికా కోరింది. డివిజన్‌కేంద్రంలో శుక్రవారం బాధితురాలు అంబికా విలేకరులతో మాట్లాడిన వివరాల ప్రకారం పాసర్లపూడి ప్రసాద్‌కు తనకు 17సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇన్ని సంవత్సరాల వారి వైవాహిక జీవితంలో ఇద్దరు సంతానం కుమారుడు వినయ్(17), కుమార్తె వాసుకి (12) ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం అంబికా భర్త ప్రసాద్ 2020లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. భర్త చనిపోవడంతో అంబికాను తన కుటుంబ సభ్యులు చేరదీయడంతో ఆమెతల్లిగారింటి వద్దనే ఉంటుంది. తనకు అత్తగారింటి వద్ద ఉండలేని పరిస్థితి ఉందని బాధితురాలు తెలిపింది. తన అత్త పి.లక్ష్మి తమకుల పెద్దమనుషులనుతనవైపు తిప్పుకుని వారిని బెదిరిస్తూ పంచాయతీ పెట్టించి లక్షల రూపాయలు తనపై దండుగ వేయిస్తూ తనను ఇబ్బందులపాలు చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. తాను ఎక్కడ ఉంటే తనపిల్లలు అక్కడే ఉండాలని కోరుతూ గతంలో పోలీసులను ఆశ్రయించడం జరిగిందని, వారు ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించింది. అత్త తనను అవమానాల పాలు చేయడానికి విశ్వప్రయత్నం చేస్తుందని అంబికా తెలిపింది. ఈ క్రమంలో తాను ఈనెల 8న పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా అది గమనించిన తన కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించి తనను కాపాడారని చెప్పింది. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి పిల్లలను తనకు అప్పగించాలని తనకు న్యాయం జరగని పక్షంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ముందు ఆత్మహత్య చేసుకుంటానని అంబికా హెచ్చరించింది. తనకూతురు అంబికాకు తగిన న్యాయం చేయాలని తల్లి పద్మావతి, సోదరులు వారణాసి రామకృష్ణ, శివవర్మ కోరారు.



# ఘనంగా ప్రజా కవి కాళోజీ 108వ జయంతి వేడుకలు

## -పాల్గొన్న డిప్యూటీ మేయర్, బల్దియా అధికారులు



పోచమ్మమైదానం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు 108వ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు విద్యార్థి దశలోనే ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరాటంలో పాల్గొని ఎన్నో సార్లు జైలుకు వెళ్లారని, అంతేకాకుండా తెలుగు ఉర్దూ, మరాఠీ, హిందీ భాషల్లో ప్రావీణ్యం కలిగిన వారని అన్ని భాషలలో ఎన్నో కవిత్వాలు, సాహిత్యాలు రాసి ప్రజలనుచైతన్య పరిచిన ఘనత వారిదేనని, ముఖ్యంగా ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మభూషన్‌తో సత్కరించారని అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలుగుబాషా దినోత్సవంగాజరుపుకుంటుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ మెడికల్ కాళేజీ కాకతీయ యునివర్సిటీ కూడా ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో గౌరవించిందని ఆమె తెలిపారు. ప్రజలందరూ ప్రజా కవి కాళోజీని దిక్కార స్వరం అని పిలిచేవారని డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ నారాయణ జయంతి వేడుకలు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణ జయంతి వేడుకలు వీఆర్ఏలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విష్ణుమాట్లాడుతూ గత 47రోజుల నుంచి నిరవదిక దీక్ష చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం తమ డిమాండ్లకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు విష్ణుతోపాటు ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నరసింహులు, రవీందర్ కుమార్, చంద్రకళ రాజయ్య, జ్యోతి, అనిత, నర్మద, ఈశ్వరి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా బీజేపీ

సంగెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఇతర పార్టీల నుంచి బీజేపి పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు బీజేపి అండగా ఉంటుందని పర్కాల నియోజకవర్గ బీజేపి పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్‌రెడ్డి,భరోసా ఇచ్చారు. సంగెం మండల పరిధిలోని నల్లబెల్లి కాట్రపల్లి, గ్రామాల నుంచి కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన 65 మంది కార్యకర్తలు, సంగెం మండల బీజేపి పార్టీ అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి నివాస సమక్షంలో బీజేపి పార్టీలో చేరినారు. కార్య కర్తలకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ నముకున్న కార్యకర్తలను, నాయకులను నట్టేట ముంచుతుందని కష్టపడే నాయకులకు, పద వులు దక్కవని ఏకాకిని చేసి తుంగలో తొక్కి పెడతారని అన్నారు. బీజేపీ పార్టీలో పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపి మండలాధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, వరంగల్ జిల్లా బీజేపి పార్టీ కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, బీజేపి మం డల నాయకులు, కే.సాయి కుమార్, రంగరాజు కృష్ణ, సమ్మిరెడ్డి, నరహరి, కే.కరుణాకర్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



### -మారపెల్లి ప్రసాద్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు

ధర్మసాగర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

11న నియోజకవర్గ కేంద్రంలోని మా గార్డెన్స్‌లో జరగనున్న టీఆర్ఎస్ యూత్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ యువజన విభాగం నియోజవకర్గ అధ్యక్షుడు మారపెల్లి ప్రసాద్ కోరారు. శుక్రవారం టీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో యూత్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడానికి ధర్మసాగర్ మండల యూత్ ముఖ్యనాయకులతో మండల పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వ హించారు. అనంతరం నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే టీఆర్ఎస్ యూత్ లక్ష్యంగా పనిచేయాలని, ఆ దిశగా ఏర్పాటు చేసి న కార్యక్రమమే ఈ నెల 11న జరిగే టీఆర్ఎస్ యూత్ ఆత్మీయ సమ్మేళనమని, ధర్మసాగర్ మం డలం నుంచి అధిక సంఖ్యలో యువతీ యువత యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ ఎసన యూత్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు సుమన్, జిల్లా నాయకులు కమలేష్, నరేష్, గుర్రాల రంజిత్, భరత్, ఆకారపు అశోక్, వక్కల సుమన్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఆణిముత్యం కాళోజీ

### -ఎంపీపీ కళావతి



సంగెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ ఆణిముత్యం కాళోజీ నారాయణరావు అని సంగెం మండలం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రజా కవి, కాళోజీ నారాయణరావు 108వ జయంతిని పురస్కరిం చుకొని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ కళావతి పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి కాళోజీని స్మరించుకుంటూ మాట్లాడుతూ, కాళోజీ గొప్ప బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన నుంచి వెలువడిన రక్షక్షరాలే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నాంది పలికాయని అతని అక్షరమే ప్రతి గుండెను కబళించి ఉద్యమకారుడిని చేసి తెలంగాణ సాధనకు ఒక ఆణిముత్యంగా వెల్గొందిదని ఆమె ఉద్ఘాటించారు. కాళోజీకి మాతృభాషపై ఉన్న మక్కువతో తెలంగాణ యాసను ప్రతికించేందుకు ఎంతగానోకృషి చేసిన బహుబాషా ప్రావీణ్యుడు, కాళోజీయే అని కొని యాడారు. నిరంకుశ పాలనకువ్యతిరేకంగా ప్రజ లను చైతన్య పరిచే కవితలు, వ్యాసాలు పుస్తక రూపంలో పొందుపర్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పడం తో పాటు, అణగారిన వర్గాలను తట్టి లేపాయని ఆమె తెలిపారు. కాళోజీ ఆశయాలను ఆలోచ నలను నేటియువతరం అవగాహన పెంచ కోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమితి అధ్యక్షులు కే.నర హరి, విద్యుత్ శాఖ స్థానిక ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, జేఈ గణేష్, విజయ సొసైటీ డైరె క్టర్ గోపతి రాజు, మండల నాయకులు మునుకుంట్ల మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త

తెలంగాణ బాషను తెలంగాణ యాసలోని కమ్మదనాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి తెలంగాణ బాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని తెలంగాణ మైనార్టీ జూనియర్ కాలేజిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బుర్ర రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా బుర్ర రమేష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి బుర్ర సునిత, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాళోజీని స్పూర్తిగా తీసుకోవాలి

భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలను తన కవిత్వంతో చైతన్య వంతం చేసిన కాళోజీ నారాయణ రావును ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. కాళోజి నారాయ ణరావు జయంతిని పురస్క రించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం కార్యక్రమంను నిర్వహించగా కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఇన్స్‌పెక్టర్‌లు రాజిరెడ్డి, సతీష్, సంతోష్, డిపిఓఏఓ అయుబ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియా సుల్తానా పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా కేటికే 8వ గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్మికులు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న చింతల రామక్రిష్ణ, బండి రాజశేఖర్, ఎర్రవెల్లి శ్రీనివాస్‌లను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గని ప్రమాదంలో గాయపడిన కార్మికులను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం హైదరాబాద్‌లో పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బీజేపీ పాలనలో రాజ్యమేలుతున్న విద్వేషం

**-రాహుల్ పాదయాత్ర చరిత్రలో నిలుస్తుంది**
**-గండ్ర సత్యనారాయణరావు**



**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**
బీజేపీ పాలనలో దేశంలో విద్వేషం రాజ్యమేలుతుందని, రాహుల్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జూడో యాత్రను రాహుల్ గాంధీ చేపట్టగా మద్దతుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పాదయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి హాజరు కాగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర విజయవంతం కావటంతో పాటు దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పేదల పక్షాన పోరాటం చేసేది, నిరంతం వారి కోసం కృషి చేసేది ఒక్క కాంగ్రేస్ పార్టీ మాత్రమే అని అన్నారు. డిల్లీ లిక్కర్ స్కాంలో కేసిఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉం దని, బీజేపికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ పిరాయించిన ప్రజాప్రతినిధుల ఆస్తులపై సీబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న బీజేపీ పార్టీకి విధానాలను ఎండగట్టాలని ఇందు కోసం మరో ఏడాది పాటు నాయకులు, కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు భువనసుందర్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయ కులు బాలరాజు, బుర్ర కోంరయ్య, సమ్మయ్య, తోట సంతోష్, రానేని రవీందర్, బేతెల్లి మధు కర్‌రెడ్డి, సమ్మయ్య, బట్టు కర్ణాకర్, తోట రం జిత్, రాకేష్, అనిల్ పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సింగరేణీ జీఎం

**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆద్వర్యంలో చేపట్టిన వాలీబాల్ పోటీలను శుక్రవారం జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. సింగరేణి బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన జీఎం శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టుజీఎం విజయప్రసాద్, ఇంచార్జీ అధికార ప్రతినిధి శివకేశవరావు, క్రీడల గౌరవ కార్యదర్శి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపలుకుల రమేష్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం చిత్ర పటానికి వినతి పత్రం సమర్పణ

**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**



తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్క రించాలని కోరుతూ విఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో సీఎం కేసిఆర్ చిత్ర పటానికి వినతి పత్రంను అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ పకిడే రాజయ్య మాట్లాడుతూ విఆర్ఏలందరికి పేస్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారందరికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గత 47 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నప్పటికి తెలంగాణ ప్రభుత్వం స్పందించటం లేదని, ఈనెల 12న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరాల రమేష్, ఏనుగు రాజబాబు, మల్యాల రాజు, మల్లేష్, పసరగొండ రవీందర్, రజిత, రాజబాబు, కుమ్మరి సారయ్య, రామన్న, సమ్మయ్య, రూప, సౌందర్య, రవి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**



కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, మాస్ మీడియా అధికారి శ్రీదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం



**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన వినాయక మండపాల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమంను చేపట్టారు. నిమజ్జన కార్యక్రమంను ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, డీఎస్పీ ఏ రాములు, సీఐ రాజిరెడ్డి కోరటం జరిగింది.అదే విధంగా భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామక్రిష్ణ ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలోని ప్రధాన రోడ్డులో ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. గణేష్ చౌక్ వద్ద హిందూ దర్మ వాహిని, అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్మవాహిని ఆద్వర్య లో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వినాయక మండళ్లను సన్మానం చేయటం జరిగింది. కాళేశ్వరంకు నిమజ్జనం కోసం వెళ్లే వినాయక మండల్ల అధ్యక్ష, కార్యదర్శులను ఆయా కమిటిలఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది. కాగా ధర్మవాహిని ఆధ ర్వంలో చేపట్టిన కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిలు హాజరై కమిటీ సభ్యులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చే కమిటీ సభ్యులను సన్మానించారు. పట్టణంలోని పలు కార్మిక వాడలకు చెందిన గణేష్ ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమంను ఘనంగా చేపట్టగా మహిళలు, పిల్లలు, యువకులు సాంప్రదాయ దుస్తులతో హాజరై కోలాటం, ఇతర నృత్యాలతో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. నిమజ్జనం రోజు శుక్రవారం పాక్షికంగా వర్షం కురవటం వలన భక్తుల సంబరాలకు కొంత ఆటంకం ఏర్పడింది.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జేఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. అనంతరం జేఏసీ నాయకులు కొరిమి రాజ్‌కుమార్ (ఏఐటియుసి), సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీఐటియు జిల్లా నాయకులు కంపేటి రాజయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడారు. గతంలో సింగరేణి కాంట్రాక్ట్ కారి ్మకులకు సీఎం కేసిఆర్ పర్మినెంట్ చేయటంతో పాటు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం కేసిఆర్ నేటి వరకు అమలు చేయలేదన్నారు. కనీసం కార్మిక సంఘాలు జేబీసీసీఐలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయటం లేదని, తద్వారా కాంట్రాక్ట్ కారి ్మకుల బతుకులు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. గత ఏడాది జూన్ నెలలో కార్మికుల జీతాల పెంపు జీవో నెంబర్ 22 విడుదల చేసి నేటి వరకు గెజిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని, లాభాల వాటాను సైతం వారికి ఈ సారి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కుడుదుల వెంకటేష్, శివ, సాయి, శ్రీకాంత్, రవీందర్ సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## కాళోజి జయంతి వేడుకలు

**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**
కాళోజీ నారాయణరావు 108 జయంతి వేడుకలు భూపాలపల్లి మున్సిపాలిటిలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వరాష్ట్ర ఉద్యమంలో తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు మన అందరికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ మానస, ఆర్ఐ భాస్కర్, మెప్మా డీఎంశ రాజేశ్వరీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు అమలులో జాప్యం తగదు



**భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త**
సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్‌తో పాటు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన సీఎం కేసిఆర్ తన హామీని నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాబు, లింగయ్య, లక్ష్మినారాయణ, రవి, శ్రీధర్, నరసన్న పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కేసీఆర్

### - ఎమ్మెల్యే రెడ్యా నాయక్

*మరిపెడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కేసీఆర్ అని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో మరిపెడ, చిన్నగూడూరు, నర్సింహులపేట, దంతాలపల్లి మండలాలలోని కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి అయిన 8 సం॥లలోనే బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తుందన్నారు. సంపన్న వర్గాల ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా వినూత్నమైన ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. పేదింటి ఆడబిడ్డల అన్నగా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను అందిస్తుంది ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపిపి గుగులోతు అరుణా రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అత్యాచారం చేసిన వ్యక్తికి 20 సం॥లు జైలు శిక్ష

### - పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రత్యేక తీర్పు

*మహబూబాబాద్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

మైనర్ బాలికను అత్యాచారం చేసిన వ్యక్తికి 20 సం॥లు జైలు శిక్ష మరియు 2 వేలు జరిమానా విధించినట్లు శుక్రవారం జిల్లా పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి పి. వసంత్‌పాటిల్ ప్రత్యేక తీర్పు వెలువరించింది. ది.వి. 08-12-2015 తారీఖున మైనర్ బాలికను అత్యాచారం చేసిన వ్యక్తి వరంగల్ జిల్లా జాఫర్‌ఘడ్ మండలం, గర్నేపల్లి గ్రామానికి చెందిన గబ్బెట చంద్రయ్య ఘాతుకానికి పాల్పడగా 11-01-2016 జిల్లాలోని గూడూరు పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై సతీష్ ప్రస్తుతం మహబూబాబాద్ పట్టణ సిఐ, నర్సంపేట ఏఎస్పీ జానవేస్లీ దర్యాప్తు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పర్చి రిమాండుకు పంపడం జరిగింది. అప్పటి డిఎస్పీ డి. రాజమహేందర్ నాయక్ కేసుపై సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు పూర్తి చేసి చిన్న పిల్లల మీద లైంగిక నేరాలకు పాల్పడ్డవారిని విచారించే పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా షెడ్యూల్ ప్రకారం గూడూరు సిఐ ఎస్‌కె. యాసిన్, ఎస్సై బి. సతీష్ సకాలంలో పోలీసుల సిబ్బందుల సహకారంతో సాక్ష్యులను హాజరు పర్చగా ప్రభుత్వం తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పద్మాకర్ రెడ్డి వాదించారు. వాదోపవాదనలు అనంతరం నిందితుడైన చంద్రయ్యకు 20 సం॥లు జైలు శిక్ష, 2 వేల రూపాయలు జరిమానా విధించారు. దీంతో ఎస్పీ శరత్ చంద్రపవార్ పోలీస్ అధికారులను అభినందించారు.

## ప్రపంచ విప్లవ మేధావి జనచైతన్య వ్యవస్థాపకులు మావో

### -ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

ప్రపంచ విప్లవ మేధావి మార్క్సిస్టు మహోపాధ్యాయుడు జనచైతన్య వ్యవస్థాపకులు మావో అని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌కె బాబన్న అధ్యక్షతన మావో 46వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా దేశంలో రైతు కుటుంబంలో జన్మించిన మావో జాతీయవాదానికి మద్దతు ఇచ్చారని తన జీవితంలో సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపనకు ప్రధాన పాత్ర పోషించారని, తన ఆలోచన విధానాలతో చైనా దేశ ప్రజలను దోపిడీ నుండి విముక్తి చేయడంలో శక్తివంచన లేకుండా ముందుకు నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ డివిజన్ కార్యదర్శి లింగన్న, నాయకులు లక్ష్మయ్య, సామ పాపయ్య, ఎండీ జబ్బార్, కోటేష్, ఐలయ్య, కృష్ణ, మురళి, కవిత, రజిత, జయమ్మ, యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.




## అన్యాయాన్ని ఎదురించిన ధిక్కార స్వరం కాళోజి

### - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

తెలంగాణ మండలికాలు అవహేళనకు గురయినప్పుడు తెలంగాణ యాస, భాష వెక్కిరించి ఆంధ్ర కవులను తెలంగాణ బొడ్డాయి దగ్గర నిలబడి ప్రతిఘటించిన ప్రజల పక్షపాతి ప్రజా కవి కాళోజి నారాయణరావు అని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదురించి ప్రజల పక్షాన నిలబడిన గొప్పవ్యక్తి అని, విప్లవానికి మూల కారణం అనేక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి కాళోజి నారాయణరావు అన్నారు. అనంతరం విద్యార్థులకు కాళోజి నారాయణ రావు రచించిన పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డా॥ దోలి సత్యనారాయణ, మైసా శ్రీనివాస్, మైసా నాగయ్య, పెద్ది వెంకన్న, పట్టాభి లక్ష్మయ్య, విష్ణువర్ధన్, కౌన్సిలర్ కోట సుధాకర్, ఆరుద్ర పరామత్మాచారి, నాగేశ్వరరావు, ఉదయ్ చందర్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి నారాయణరావు గొప్ప మేధావి

### - జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

తెలంగాణ సాహిత్యానికి, సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజి నారాయణరావు అని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో రామ్మడుగు అమృతరావు, గుగులోతు వెంకన్న, రుద్రారావు వీరేందర్, కొండాబత్తుల శంకర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, గుగులోతు అనిల్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంపటి విజయ్ రాజ్ మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ కోసం అందరూ కృషిచేయాలని, కాళోజి తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమని, వరంగల్ నగరంలోని ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజి పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఆయన సేవలకు భారతప్రభుత్వం పద్మ విభూషణ అనే బిరుదు ఇచ్చి సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, రేణు కాదేవి, రఘుపతి, పుష్పలీల, సోని, శ్రీలత, విద్యార్థులు, పాల్గొన్నారు.



## మార్క్సిస్టు మహోపాధ్యాయులు మావో

### - సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి

*తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*



పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీని అంతమొందించడానికి ప్రజలకు పోరాట పాఠాలు నేర్పిన గొప్ప నాయకులు మావో అని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయం ముందు మావో చిత్రపటానికి పూల మాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తి మావో అన్నారు. వివక్షకు గురవుతున్న దోపిడీ అణచివేతకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాడి ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించిన మహనేత అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, బాలు, రామ్మూర్తి, వెంకన్న, లక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

*తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా భక్తులు వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అన్ని వార్డులలోని వినాయక విగ్రహాలను పెద్ద చెరువు వద్దకు తీసుకువచ్చి ఎడతెరపి లేకుండా కురుస్తున్నప్పటికీ భక్తులు వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుక

**నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని మేచరాజుపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకను పాఠశాల ఎచ్ఎం శాగంటి స్వామి, ప్రాథమిక పాఠశాల ఎచ్ఎం సంపత్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు. అనంతరం ఆయన సేవలను ఉపాన్యాసాల ద్వార కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అద్యాపకులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో.....**

పెద్దవంగర : బతుకంతా తెలంగాణకిచ్చిన మహానీయుడు కాళోజి నారాయణరావు అని ప్రదానోపాధ్యాయుడు ఎర్రోజు విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల్లో తెలంగాణ భాషా దినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుక

**నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్‌రావు 59వ పుట్టినరోజు వేడుకను తెరాస పార్టీ శ్రేణుల మద్య మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేం ద్రంలోని భక్త మార్కేండయ దేవాలయ భవనంలో ఘనంగా వేడుకను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్ ముఖ్య అతిధిగా విచ్చేసి, పార్టీ శ్రేణుల మద్య కేక్‌ను కట్‌చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బానోతు బీముడు, నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, మాజీ సర్పంచ్ కస్తూరి శ్రీనివాస్, నెలకుర్తి వెంకట్‌రెడ్డి నాయకులు జిలుకర యాలాద్రీ, కొప్పు శ్రీనివాస్, రేసు వెంకన్న, గజ్జెల వినోదు రెడ్డి, దాసరి ప్రకాష్, జెల్ల పరుశరాములు, కూరపాటి వెంకటేశ్వర్లు, చిలుకూరి వెంకటేశ్వర్లు, కస్తూరి శంకర్, మామిడాల వెంకటేశ్వర్లు, తండ నర్స య్యతోపాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం, ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపెల్లి గ్రామాల్లో మంజూరైన నూతన పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ మంజూరి పత్రాలతోపాటు కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవిన వీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, అర్ఎస్ఎస్ జిల్లా భూక్య బాలాజీ, నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు అనీల్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యాసం రమేష్, అయా గ్రామాల సర్పంచ్‌లు కాశమల్ల పద్మసాయిలు, బొమ్మెర అశోక్, వెలిశాల లక్ష్మిదేవేందర్‌రావుతోపాటు తెరాస నాయకుల, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలి

**పెద్దవంగర, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**


. ఉపాధ్యాయ ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలని టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రతి పాఠశాలను సందర్శించి, ఆయా పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామి కూడా నాలుగేళ్లుగా అమలు కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి అద్దం పడుతుందన్నారు. ఉపాద్యాయ ఖాళీల భర్తి చేపట్టాలని, అప్పటివరకు బోధనావసరాల రీత్యా విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఫ్యామిలి పెన్షన్ కాకుండా మొత్తంగా సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు సోమారపు ఐలయ్య, మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా కౌన్సిలర్ చింతల సురేష్, అంజనేయులు, నాయకులు నరేష్, సుదర్శన్, యుగేందర్, నాగమణి, శిరిష తిదితరులు పాల్గోన్నారు.



## సిఎం చిత్ర పటానికి వినతి పత్రం

**పెద్దవంగర, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని విఆర్ఏలు సిఎం చిత్ర పటానికి శక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఏలు తమ సమస్యల కోసం 47రోజులుగా సమ్మె చేస్తున్న తమ గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో విఆర్ఏలందరికి పే స్కేలు అమలు చేస్తాం అని ప్రకటన చేసి 2సంవత్స రాలైనా కార్యరూపం దాల్చలేదని అవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను అనుసరించి దశల వారిగా వినతి పత్రాలు, నిరసనలు తెలియజేసిన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా జులై నెల 25 తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్నామని, నేటికి 47 రోజులైనా ప్రభుత్వం స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల బాలారాజు, జలగం సతిష్, అంజయ్య, వేణు, వెంకన్న, జ్యోతి, సోమయ్య, వెంకటనారయణ, పద్మ, వెంకటయ్య, రవి తదితరులు పాల్గోన్నారు.



## తొర్రూరు వార్త

## ప్రపంచ కమ్యునిష్టు నాయకుడు మావో

**నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడిని అంతమొందిండటానికి ప్రజలకు పోరాటం నేర్పిన ప్రపంచ కమ్యునిష్టు నాయకుడు మావో అని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంద నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శి ఇరుగు అనీల్, డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య అన్నారు. శుక్రవారం మావో 46వ వర్దంతిని పురష్కరించుకుని మండలంలోని బంజర, మేచరాజుపెల్లి గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల ప్రజలు రకరకాల పేర్లతో దోపిడి, అనచివేతకు గురౌవుతుంటే కమ్యూనిష్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించిన మహానీయుడు మావో అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, వెంకన్న, పరుశరాములు, నర్స య్య, యాకలక్ష్మి పాల్గొన్నారు.



## విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి

**నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని మునిగలవీడు శివారు సబ్‌స్టేషన్ సమీపంలో క్వారీ యజమానుల నిర్లక్ష్యానికి గురై గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే లాల్‌తండాకు చెందిన బాదతుడు అంగోత్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం....కా వ్రీ యజమానులు క్వారీనుండి నీటిని తోడడానికి విద్యుత్ మోటర్లను బిగించారు. ఈ విద్యుత్‌వైర్లు భూమిపైపరిచి ఉండటంతో తాను 22గొర్రెలను మేపుతున్న క్రమంలో 3గొర్రెలు విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గొర్రెల విలువ రూ.80వేల వరకు ఉంటుందని, క్వారీ యజమానులపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## వినాయక సన్నిధిలో ప్రత్యేక పూజ

**నర్సింహులపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ఆలయ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం అర్చకులు దేవేందర్ శర్మ, అజయ్ శర్మల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని నిర్వహిించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం కమిటీ సభ్యులు వేముల నరసింహారెడ్డి, కొండబత్తిని రవికుమార్, గౌని ఉపేందర్, ఎరనాగి రమేష్, జగదీశ్వర్, రమేష్, విక్రమ్, కిరణ్, యాధగిరి తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి విశిష్ట పురస్కారానికి మండల వాసి

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

ప్రజాకవి కాళోజి విశిష్ట పురస్కారానికి మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కొమ్మాల సంధ్య ఎంపికయ్యారు. ప్రస్తుతం సంధ్య ములుగు జిల్లా తాడ్వాయిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. తెలుగాభాషా చైతన్య సమితి, శ్రీ త్యాగరాయ గానసభ తెలంగాణ రచయితల సంఘం, అక్షర కౌముది సేవా సంస్థ, లక్ష్యసాధన ఫౌండేషన్, పాలడుగు న ఆగయ్య కళాపీఠం వారు సంయుక్తంగా ఈనెల 10న హైదరాబాద్ త్యాగరాయ గానసభలో నిర్వహిస్తున్న కాళోజి జయంతి సందర్భంగా సంధ్యను ఈ పురస్కారానికి ఎంపిక చేసారు.



తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తిరిగి బతుకమ్మ పాటలను సేకరించి కొన్ని స్వంతంగా రచించిన సంధ్య 108 పాటలతో పూల జాతర బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఆవిష్కరించారు. దీనితో పాటు అనేక సామాజిక అంశాలపైన వ్యాసాలు రాస్తూ ప్రజాదరణ పొందారు. మాతృ భాష మృత భాష కారాదు, అమ్మ భ్రూషకు సంకెళ్ల అంటూ తెలుగు భాషాభివృద్ధికి సంధ్య అనేక వ్యాసాలు రాసారు. కాళోజి విశిష్ట పురస్కారాన్ని అందుకోబోతున్న సంధ్యను ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. సర్పంచ్ గంట సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా అశోక్

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన నద్దునూరి అశోక్‌స్టాలిన్ ఎన్నికయ్యారు. ఈనెల 4 నుండి నాలుగు రోజుల పాటు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్‌లో నిర్వహించిన సిపిఐ రాష్ట్ర మూడో మహాసభల్లో కౌన్సిల్ సభ్యుడిగా అశోక్‌స్టాలిన్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2006 నుండి సిపిఐ పార్టీలో కొనసాగుతున్న పార్టీలో అంచెలంచెలుగా పదవులు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగాడు. ఈ సందర్భంగా అశోక్‌స్టాలిన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపాడు.



## కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషాభివృద్ధికి కాళోజి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, అధ్యాపకులు ప్రసాద్, కృష్ణప్రసాద్, సంతోష్, కొమ్మాలు, వీరన్న, బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బరిగలపల్లి పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడా

ములుగు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :

మండలంలోని బరిగలపల్లి పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో గురువారం జరిగింది. విద్యార్థులు అన్నం తినే ముందు, తిన్న తిరువాత చేతులు శుభ్రంగా ఎలా కడుగుకోవాలో తెలిపారు. సహచర ఉపాధ్యాయుడు పోరిక రతన్ సింగ్ ఆరోగ్య రక్షణ, నీటి పొదుపు చేయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు త్రాగునీటిని సురక్షితంగా ఉంచే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఎల్లమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రపంచ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో కాళోజి జయంతి

ములుగు టౌన్, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)

ప్రజాకవి పద్మ విభూషణ్ కాళోజి జయంతిని పురస్కరించుకుని ప్రపంచ మానవ హక్కుల సంఘం ములుగు జిల్లా కో ఆర్డినేటర్ మాడిశెట్టి



ప్రకాష్ ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై ఎక్కుపెట్టిన ప్రజాకవి కాళోజి అని, తెలంగాణ ప్రజల ఆవేదన ప్రపంచానికి చాటి చెపుతూ ఆయన నా గొడవను రాసి ప్రజాకవిగా నిలిచారని అన్నారు. ఆయన ధిక్కార కవిత్వమంతా తెలంగాణ మాండలికంలోనే సాగడం శుభపరిణామమని అన్నారు.

## తెలంగాణ తొలిపొద్దు కాళోజి

### -ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

గార్ల, సెప్టెంబర్9 (ప్రభాతవార్త):

పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు తెలంగాణ తొలిపొద్దు ప్రజాకవి కాళోజి నారాయణ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు, జిల్లాపరిషత్ బాలుర



ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రజాకవి కాళోజి నారాయణ జయంతి వేడుకలను వేర్వేరు కార్యక్రమాల్లో ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడని అన్నారు. ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదులిక, విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంగించి గణపతి ఉత్సవాలను నిర్వహించాడని, అన్యాయాన్ని ఎదిరిస్తే నాగొడవకు సంతృప్తిని, అన్యాయం అంతరిస్తే నాగొడవకు ముక్తిప్రాప్తి, ఎదురించిన వాడే నాకు ఆరాధ్యుడని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో రాష్ట్రం అభివృద్దిలో బాటలో పయనిస్తుందని, తెలంగాణ భాషకు చేసిన సేవలకు గాను కాళోజి జయంతిని మాతృభాష దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగినదని సూచించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు కొప్పివెట్టి సురేష్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, టి.నాగేశ్వరావు, డాక్టర్ యు.శ్రీనివాస్, రాంబాబు, ప్రసాద్‌రావు, నాగేశ్వరరావు, స్రవంతి, నాగశ్రీ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుడి రాంప్రసాద్, ఉపాధ్యాయులు చింతనిప్పురమేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కురవి, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త):

మండలంలోని సూదనపల్లి ప్రభుత్వ పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి తెలుగు భాషకు చేసిన కృషిని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న పూలమ్మ, ఉపాధ్యాయులు ప్రదీప్, మాధవరావు, తాతారావు, అంజాద్ పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## పండ్లు పంచారు..మొక్కలు నాటారు..

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం



గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ అనుచరుడు, టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు కాయితోజు దేవేంద్రాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ తర్వాత ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రవీందర్‌రావు జిల్లాలో సిఎం కెసిఆర్‌కు ప్రధాన అనుచరుడుగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న, పార్టీ శ్రేణులు లింగన్న, రాజు, సురేష్‌నాయక్, వీరన్న, లాలు, సాబీర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత రెండు మాసాలుగా మండలంలోని పలు గ్రామాలు, తండాలు, గుడాలలో, విద్యా సంస్థలలో ఈ వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శు క్రవారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మండలంలోని భూపతిపేట సమీపంలోని లక్ష్మణ్‌తండాలో వైద్యశిబిరం నిర్వహించి 49 మందికి వైద్య పరీక్షలు జరిపారు. ఇందులో ఐదుగురిని జ్వర పీడితులుగా గుర్తించి వారి నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యాధికారులు తెలిపారు. అదే విధంగా తండాలో డ్రైడే నిర్వహించి తండావాసులకు దోమల నివారణపై అవగాహన కలిగించినట్లు తెలిపారు. అదేవిధంగా తీగలవేణి పిహెచ్‌సి ఆధ్వర్యంలో గుండెంగ శివారు ధంజ్యాతండాలో శిబిరం నిర్వహించారు. తండావాసులకు 66 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యుడు కిరణ్ తెలిపారు. పదిమంది నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో కాళోజి జయంతి

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈమేరకు తహసిల్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటాలను పెట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణా భాష దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి నాగరాజు, ఎమ్ఓ సుమలత, మండలపరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ కరణ్‌సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరామాలయంలో నేడు మహాఅన్నదానం

గంగారం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో కోదండరామాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ మండపం వద్ద ఈనెల 10న మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ సైప సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గూడూరు సిఐ యాసిన్, గంగారం ఎస్ఐ ఉపేందర్‌లు విచ్చేసి పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

# అస్సాం ముఖ్యమంత్రిపై మంత్రి ఎర్రబెల్లి ఫైర్




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరుగుతున్న హైదరాబాద్‌లో మత ఘర్షణలు రెచ్చగొట్టడం కోసమే అస్సాం ముఖ్యమంత్రి వచ్చారు గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని పద్మక్షమ్మ గుట్ట, సిద్దేశర గుండం చెరువులో బందం చెరవులో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ ప్రావీణ్య, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం జరుగుతున్నట్లే అస్సాంలో కూడా జరుగుతుంది. అక్కడ నిమజ్జన వేడుకల్లో పాల్గొనకుండా హైదరాబాద్ రావడం వెనుక అంతర్యామేమిటన్నారు.

కేసిఆర్ సారథ్యంలో ఎనిమిది ఏళ్ల నుండి ఎలాంటి అల్లర్లు లేకుండా హైదరాబాద్‌లో నిమజ్జనం జరుగుతుందని అస్సాం ముఖ్యమంత్రి రాక వల్ల హైదారాబాద్‌లో ఉద్రిక్తత నెలకొందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణలో రాజకీయ దురుద్దేశంతోనే



బిజెపి నేతలు మతగర్షణలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. కాగా వరంగల్ మహానగరం ఎంతో చారిత్రాత్మకైందని సాహిత్య, సాంస్కృక, నగరం కాకతీయుల పాలనలో ఇక్కడ అనేక దేవాలయాలు వెలిశాయి. మత సామరస్యానికి పెట్టింది పేరు, ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని, వినాయక చవితి, వినాయక విగ్రహాల నిమజ్జనం అత్యంత భక్తి శ్రద్దలతో జరుగుతుంది. అధికారులు బంధం చెరువు, సిద్దేశ్వర గుండంలలో మంచి ఏర్పాట్లు చేశారని సమన్వయంతో పనిచేస్తున్నారని ప్రజలు సహకరించి నిజమ్జనం బాగా జరిగేలా సహకరించాలని ఆయన అన్నారు.

# గణపతి నిమజ్జనంలో పాల్గొన్న కలెక్టర్

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో గణపతి నిమజ్జన వేడుకల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి పాల్గొని నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని దామెర చెరువులో ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ చేతుల మీదుగా బొజ్జగణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో అడీషనల్ కలెక్టర్ హరిసింగ్, మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, ఏసీపీ సంపత్‌రావు, ఎంఆర్వో రామ్మూర్తి, నర్సంపేట సిఐ పులి రమేష్, కౌన్సిలర్లు రాంబాబు, గురురాజు, రామప్ప, ఇందిరా, శ్రీదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజి స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య



ములుగు టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త
ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిదాయకమని వారి రచనలు అనేక మందిని చైతన్యం వైపు నడిపించాయని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరిచే విధంగా కాళోజీ అనేక రచనలు చేశారని తెలంగాణ భాషను వ్యాప్తి చెందే విధంగా ఆయన రచనలు ఉండేవని గుర్తు చేశారు.రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో వారి రచనలు ఎంతో దోహదపడ్డాయని అన్నారు.ఆయన స్ఫూర్తితో ఆయన జన్మదినం సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గణేష్, డీఆర్వో రమాదేవి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఉనికిని ఎండగడుతాం..

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త
మావోయిస్టుల ఉనికిని ఎండగడుతామని భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని పోలీసు సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటారం, మహదేవపూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్‌లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో మావోయిస్టులు తమ ప్రాభాల్యాన్ని కోల్పోయారని దీంతో తెలంగాణలో పాగా వేయాలని అనుకుంటున్నారని తెలిపారు. దీంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమై వారి కదలికలపై దేగకన్ను వేయడం జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికే వాహనాల తనిఖీలు, కార్డెన్ సర్చ్‌లతో పాటు అనుమానిత గ్రామాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎగువన గల రాష్ట్రాల్లో అక్కడి స్థానిక మావోయిస్టులకు తెలంగాణ మావోయిస్టులకు ఏర్పడ్డ సంఘటనలతో ఏప్రాంతం వారు ఆప్రాంతంలోనే క్యాడర్‌ను కొనసాగించాలనే దానిపై వారు తెలంగాణకు వచ్చి ఉనికిని పొందాలనే తాపత్రయం చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో ఎవరైనా సరే రాజ్యాంగం విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనులు చేస్తేనే ప్రజలు ఆదరించే పరిస్థితులు నెలకొన్నాయని, ప్రశాంతమైన వాతావరణంలో చిచ్చులు పెట్టేందుకు మావోయిస్టులు కుటిలయత్నాలు చేస్తే దాని ప్రతిచర్య అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే ఈప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, మారుమూల గ్రామానికి చేరుకోవాలంటే ఒకప్పుడూ కొన్ని రోజుల సమయం పటేట్టదని కానీ ప్రస్తుతం కొంతసేపట్లో అట్టి ప్రాంతానికి చేరుకోనే విధంగా రోడ్డు మార్గాలు నెలకొన్నాయని అన్నారు. అదేవిధంగా ప్రజలు ఒకప్పటిలా కాకుండా చైతన్యాన్ని వెలుగొందారని, విద్యతో పాటు అన్ని రంగాలుగా అభివృద్ధి పథంలో నడుస్తున్నారని తెలిపారు. కావున మావోయిస్టులు ఎలాంటి పాచికలు పారద్రోలినా కానీ ఆకర్షితులకు లోను అయ్యే పరిస్థితి లేదన్నారు. ఒకవేళ మావోల భావజ్వాలాలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తుతో పాటు కన్నవారి కడుపుకోతను మిగల్చకుండా తమ జీవితాలను

## భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు

## మావోయిస్టులు అదుపులో ఉన్నారనేది నిజం కాదు..

## ప్రజలు మావోయిస్టుల ఆదరణను కోరుకుంటలేరు

## వాంటెడ్ మావోల పేర ఫోటోల ప్రదర్శన

## మావోలను పట్టిస్తే రివార్డులను అందజేస్తామని వెల్లడి

ఉన్నత శిఖరాలకు చేరే విధంగా మసులుకొని తమ ప్రాంతాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చి చక్కటి జీవితాలను గడుపాలని సూచించారు. మావోయిస్టులకు మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో తమ ఉనికిని కోల్పోయి ఈప్రాంతంలోని మావోయిస్టులు ఎన్నడూ లేని విధంగా తమ ధోరణిలో పాత పంథాను నెలకొల్పేందుకు అనేక మార్గాలు, రిక్రూట్‌మెంట్‌ల పేర వలలు పన్నినా వారి పన్నాగంలో ఎవరూ కూడా చిక్కుకోవడం లేదని అన్నారు. ప్రతి యువత తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి ఉన్నతులుగా ఎదిగి ఎంతోమందిని ఆదరించి వారికి చేయూతనివ్వాలనే సంకల్పంతో తమ దృష్టికోణం ఉందని అంతేగానీ అడవిబాట చేతబూని వారు నేర్పించే ఆటవిక జీవితంలో మగ్గాలనే దిశలో ఏఒక్క తల్లిదండ్రులు లేరని కావున మావోయిస్టులు స్వచ్ఛంధంగా తమకు తామే పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి వారి పేర ఉన్న క్యాడర్‌ను బట్టి రివార్డులను పొందాలని సూచించారు. మావోయిస్టుల పేర ఉన్న రివార్డులు వారి ఫోటోలతో సహ అనేక ప్రాంతాల్లో ప్రదర్శించడం జరిగిందని, నమ్మదగిన సమాచారం మేరకు వారియొక్క వివరాలను అందజేస్తే వారికి కేటాయించిన రివార్డులను అందజేసి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు మావోయిస్టుల పేర్లు, ఫోటోలతో కూడిన ప్రతులను పోలీసు అధికారులు సమావేశంలో ప్రదర్శించారు. ఈసమావేశంలో కాటారం, మహదేవపూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్, కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు దాసరి సుధాకర్, రాజ్‌కుమార్ మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.





# వజ్రోత్సవాలను పకడ్బందిగా నిర్వహించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త
జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పకడ్బందిగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ సమైక్యత పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 16న భూపాలపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున అంబేద్కర్ సెంటర్ నుండి స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ నెల 17న జాతీయ జండాను ఆవిష్కరణతో పాటు హైదరాబాద్ నిర్వహించే కార్యక్రమంకు ఎస్‌టి వర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గోనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 18న జిల్లా కేంద్రంలో తెలంగాణ జాతీయ సమైక్యతను చాటేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జడ్పీ సీఈఓ శోభారాణి, డిఆర్‌డిఓ పిడి పురుషోత_ం, డిపిఆర్‌ఓ శ్రీధర్, సిపిఓ ఆశాలత, ఏవో మహేష్‌బాబు పాల్గొన్నారు.



# ప్రజల మనిషి కాళోజి..

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:
అన్యాయాన్ని ఎదురించి ప్రజల పక్షాన న్యాయం జరిగేలా తన విజ్ఞానాన్ని వినియోగించి చైతన్యవంతం చేసిన మహానుభావుడని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రభుత్వం కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదురించాలని ప్రజల్లో ధైర్యం నూరిపోసిన నిజాయితీకి చట్టబద్దతకు కట్టుబడిన వ్యక్తి కాళోజీ అన్నారు. తొలి తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని ప్రత్యేక రాష్ట్రసాధనకోసం నినదించిన ఉద్యమకారుడుగా గుర్తింపు పొందినట్లు కలెక్టర్ తెలియచేశారు. ఉద్యమంలో తనదైన శైలిలో చురుకైన పాత్ర పోషించినట్లు తెలిపారు. అన్యాయం ఎదిరించిన కాళోజి కలం నుంచి జాలువారిన ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క మాట భావితరాలకు పోరాట స్ఫూర్తినింపిన నిరసన కెరటం ఆయనని తన జీవితాన్ని అంతా ప్రజా ఉద్యమానికే ధారపోసి తనకంటూ ఏమీ మిగిల్చుకోలేదన్నారు. ప్రత్యేక తెలంగాణకోసం తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో కాళోజి సంధించిన కవితా వస్త్రాలు తెలంగాణ నష్టపోయిన తీరును తెలిపారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిరా భవానికి బాటలు వేశారని అటువంటి మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భావితరాలకు కూడా త్యాగ ధనుల కృషిని తెలియచేయాలన్నారు. ఆయన ఆశయాల్లో అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని నిజాయితీకి నిబద్ధతకు పేరుతెచ్చుకోవాలన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

